నెర్వోటాల్ 220 మిలి. బ్లిస్టర్ రూ. 6.75.
నరముల బలహీనత...నిస్త్రాణి..పాలిమాలిక పైత్యాదడ..అజీర్ణమును హరించును—బలవర్ధకము..రక్తమును వృద్ధిచేయుటానికి!
ఇండియన్ మెడిసిన్ హౌస్ ఫోన్ 3818
విజయవాడ.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 51

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను, సమర్థముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా, ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
బ్రాంచి:- 501 మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

విజయవాడ, సోమవారం 22-5-1967 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు: 12 పైసలు

జిల్లాస్థాయిలో వ్యవసాయశాఖ పటిష్టతకు చర్యలు

భారతలో అధికోత్పత్తి సాధనకు ఫోర్డ్ ధర్మసంస్థ సూచనలు

పి. ఎల్. 480 నిధులతో ప్రత్యేక పరపతి సంస్థ ఏర్పరచాలని కూడా సిఫార్సు

న్యూఢిల్లీ, మే 21:

భారత దేశంలో వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి పరచేందుకు జిల్లా స్థాయిలో వ్యవసాయ విషయాల పరిపాలనా యంత్రాంగాన్ని ఏకీకృతం చేయాలని ఫోర్డ్ ధర్మసంస్థవారు సిఫార్సు చేశారు.

ప్రత్యేక సాంకేతిక సలహా సదుపాయాలు కల్పించి, అధికారుల బాధ్యత తగ్గించి జిల్లా పరిపాలన వ్యవస్థను అభివృద్ధిపరచవచ్చునని కూడా ధర్మసంస్థ నిపుణులు సూచించిన ప్రత్యేక నివేదిక తెల్పుతోంది.

తన స్వల్పకాలిక అవసరాల నిమిత్తం రైతు ప్రభుత్వ సంస్థలనుంచి వెయ్యి, రెండువేల ఋణం పొందడానికి నెలల తరబడి వేచి వుండనవసరం లేదనీ, రసాయనిక ఎరువులు, మేలు రకం విత్తనాలు, మంచి పనిముట్లు కొనుగోలు చేసుకునేందుకు రైతు తనకు లభించిన పరపతిని వినియోగించుకో గలగడానికి సూక్ష్మమైన పద్ధతిని రూపొందించాలనీ ఈ నివేదిక సూచించింది.

ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగంలో జిల్లా వ్యవస్థ "అతిబలహీనమైనది"గా ఉన్నదని ఫోర్డ్ ధర్మ సంస్థ భావిస్తోంది. అందువల్ల అమెరికావారి ఆదీనంలో ఉన్న భారతీయ ద్రవ్యం నుంచి కొంత పెట్టుబడి పెట్టి ఒక ప్రత్యేక ప్రాతిపదికను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది.

లేకపోతే షరతులపై వ్యవసాయ పరపతి సంస్థకూర్చేందుకు పి. ఎల్. 480 నిధుల సహాయంతో వ్యవసాయ పరపతిసంస్థకొకటి ఏర్పాటు చేయాలన్నది మరొక ప్రతిపాదన. ఈ సంస్థ సహకార పరపతి సంస్థలతో పోటీ చేస్తుంది.

ఈ ప్రతిపాదనలను ఆమోదించినట్లయితే జనం చేతిలో డబ్బు ఎక్కువై ద్రవ్యోల్బణం తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉంటుందేమోనన్న భయంతో అధికారులు వీటిని పరిశీలిస్తున్నారు. దీనివల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కలిగే ప్రభావంగూర్చికూడా వారు ఆలోచిస్తున్నారు. (నాథన్)

సిక్కిం పౌరులు

చైనా ప్రచారానికి లొంగని స్థితి

న్యూఢిల్లీ, మే 21: హిమాలయన్ దేశమైన సిక్కింను చైనా శాశ్వతంగా పోగొట్టుకున్నట్లేనని, ఆ దేశంలో వారంరోజులపాటు పర్యటించి వచ్చిన యు. ఎస్. ఐ. ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నాడు.

సిక్కిం ప్రజలకు తమకు ఉత్తరాన గల పొరుగు దేశమైన చైనా పట్ల గాని, దాని సిద్ధాంతాల పట్ల కాని ఎంతమాత్రం ఆదరణలేదు. చైనీయుల ప్రచారం సిక్కింలో ఏమాత్రం ప్రభావం కలిగియుండలేదు. టిబెట్‌లో చైనీయుల అరాచకాలు, జరైలామా పారిపోవటం వారికి ఇంకా స్ఫురణకు వున్నది. చైనాతో తమ దేశం ఏ విధంగా సంబంధాలు పెట్టుకొన్న బాలదని సిక్కిం చోగ్యాల్ పలుమార్లు ప్రకటించారు. సిక్కింలోని అన్ని రాజకీయ పక్షాలు ఈ చైనాకి వ్యతిరేకంగా సిక్కింలో రక్షణ ఏర్పాటు చేయడంలో సిక్కిం పార్టనర్ భారతదేశానికే అందజేసిన పూర్వయోగ్యతకు అనుగుణంగానే చైనా పట్ల సిక్కిం వైఖరి రూపొందుతున్నది.

సిక్కిం రక్షణ బాధ్యత పూర్తిగా భారతదేశానికే వదిలివేయాలన్నది సిక్కిం అధినేత, అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయం. రక్షణ విషయంలోను, భారతీయ దళాల సంక్షేమం విషయంలోను సర్వతోముఖ సంపూర్ణ సహకారాన్నే వారు గుర్తించగలవారు. సిక్కిం పౌరులు, భారతీయ సైనికుల మధ్య సంబంధాలు కూడా సుహృద్భావపూర్వకమైనవి.

సాంద్ర వ్యవసాయ పథకాలకు అవరోధాలు

న్యూఢిల్లీ, మే 21: కొన్ని జిల్లాలలో అమలు జరుగుతున్న సాంద్ర వ్యవసాయ పథకాల అభివృద్ధి "మొత్తంమీద ప్రోత్సాహకరంగా" వున్నా అన్ని స్థాయిలో మరింతగా అభివృద్ధి పొందుకో జరగవలసిన ఏర్పాట్లు చాలా వున్నాయని ప్రణాళికా సంఘం తాలూకు ఉన్నత స్థాయి నిపుణుల సంఘం అభిప్రాయపడింది.

ప్రణాళికా సంఘం అడనపు కార్యదర్శి డాక్టర్ జస్ ఆర్. సేన్ దానికి అధ్యక్షుడు. 1960 65 సంవత్సరాలకు సంబంధించిన మధ్యకాల ఎదింపులోనికిలో వీర పై విషయం తెలియజేశారు.

పూర్వకాలపు పరిపాలనా వ్యవస్థ మారాలని, పరపతి—మార్కెటింగ్, ధరలు, పరిశ్రమలు, దిగుమతులు, పెట్టుబడులు, పిలాలకు సంబంధించిన ప్రభుత్వ మీలువిధానాలు మారాలని, ఇప్పటి విధానాల సాంద్ర వ్యవసాయ పథకం పూర్తి ప్రయోజనాలు పొందడానికి అనుగుణంగా లేవని కూడా ఈ నివేదికలో విమర్శించారు.

ఘెరావోలను ప్రబోధిస్తున్న మంత్రి

న్యూఢిల్లీ, మే 21: బీహార్‌లో క్షామపీడితుల సహాయ కార్యక్రమాలు నిర్వహించే అధికారులు అవసరమైతే వ్యవహరించినట్లయితే ఇకమీదట ఘెరావోలను ఎదుర్కోవలసి వస్తుంది.

రెవెన్యూ మంత్రి శ్రీ ఖాదీర్ సింగ్ ఈ విషయం నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

తమకు రావలసిన పూర్తి రేషనీ, వేతనాలు, ఇతర రకాల సహాయం ఇవ్వని అధికారులను "ఘెరావ్" చేయవలసిందని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం బాహాటంగా చెబుతోందని మంత్రి వివరించారు.

సహాయక కేంద్రాల నుంచి తాము పొందవలిసిన సహాయం మేరకూ బహిరంగ సభలలో ప్రజలకు వివరిస్తున్నారు. (యు. ఎస్. ఐ.)

దేశంలో బంగారం ఉత్పత్తి తగ్గుదల

బొంబాయి, మే 21— 966 సంవత్సరంలో, అంతకుముందు సంవత్సరంలోకంటే బంగారం ఉత్పత్తి 3.8 శాతం తగ్గినట్టు కామ్యూనల్ మానిటరింగ్ సంస్థ 1966 వార్షిక సమీక్షలో తెలియజేయబడింది. 1962 నుంచి కూడా భారత స్వర్ణోత్పత్తి తగ్గుముఖం పట్టింది. 1966లో భారతలో బంగారం ఉత్పత్తి 1.25 లక్షల ఔన్సులు మాత్రమేనని, అంతకుముందు సంవత్సరంలో ఉత్పత్తి 1.30 లక్షల ఔన్సులు అని ఈ సమీక్షలో తెలియజేయబడింది. రిజర్వు బ్యాంకు బులిటిన్ తాజా సంచికలో పై విషయం ప్రకటించబడింది.

హెచ్. ఎం. టి. ఉత్పత్తి కార్యక్రమం తగ్గుముఖం

జనరల్ మేనేజర్ శ్రీ రామచంద్ర వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 21:

యాంత్రిక పరికరాలకై ఆర్డర్లు తగ్గిపోతుండటం దృష్ట్యా, హిందుస్థాన్ యాంత్రిక పరికరాల ఫ్యాక్టరీలో పారిశ్రామిక కార్యకలాపాలు ప్రస్తుతం చాలా తీవ్రంగా తగ్గుముఖం పట్టినవని, హెచ్. ఎం. టి. జనరల్ మేనేజర్ శ్రీ రామచంద్ర నేడిక్కడి చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో క్షామ పరిస్థితులు, ఉత్పత్తిల్లో కానవస్తున్న కొరత దోరణి, తత్ఫలితంగా వ్యవసాయక రంగంలో ధరలుమున్నెన్నడూ లేనంతగా పెరగటంవల్ల ఇతర వినియోగ వస్తువులు, పారిశ్రామిక ముడి వస్తువులపై వ్యతిరేక ప్రభావం కలిగిందని ఆయన నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

యాంత్రిక పరికరాలు చెప్పుకోదగ్గంత పెద్ద పరిమాణంలో దిగుమతి అవుతున్న ఈ క్లిష్ట పరిస్థితి కారణంగా హెచ్. ఎం. టి. సంస్థ తన ఉత్పత్తులను తగ్గించవలసి వచ్చింది. దేశంలోని పరిశ్రమలనుంచి గిరాకీ లేక పోవటంవల్ల హెచ్. ఎం. టి. లో సరకు నిల్వపుండి పోతున్నది. 1966—67 సంవత్సరంలో 1.75 కోట్ల విలువైన యంత్రాలు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించబడగా కోటి రూపాయలు విలువైన యంత్రాలు మాత్రమే హెచ్. ఎం. టి. సంస్థ ఉత్పత్తి చేసింది.

1966—67లో హెచ్. ఎం. టి. సంస్థ ఉత్పత్తి క్రిందటి ఏడాదికన్న పెరిగినప్పటికీ, సంస్థ అన్ని శాఖలు పూర్తి శక్తితో పనిచేసి 18.5 కోట్ల రూపాయల విలువైన వస్తువులు తయారు చేయలేక పోయాయి. మొత్తం 17 కోట్ల రూపాయల విలువైన వస్తువులు తయారైనాయి. ఇందులో యాంత్రిక పరికరాల విలువ 11 కోట్లు.

ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, ఉత్పత్తి మార్గాలలో వైవిధ్యం తెస్తూ హెచ్. ఎం. టి. ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని చేపట్టినదని శ్రీ రామచంద్ర చెప్పారు. గేర్‌బాక్స్, సింగిల్ స్పిండిల్ ఆటోమాటిక్స్, సర్ఫేస్ గ్రైండర్స్, పైలట్ కాఫీఇంగ్‌లేతలు, మొదలైన ఆధునిక పరికరాల ఉత్పత్తికిగాను హెచ్. ఎం. టి. సంస్థ లైసెన్సు ఒప్పందాలపై సంతకం చేసింది.

పాడ్యమైనంతవరకూ ఈ పరికరాలను త్వరితంగా చేయడానికి కృషి జరుగుతున్నది. ఈ పరికరాల ఉత్పత్తివల్ల దేశంలో యాంత్రిక పరికరాల అవసరాలకు, ఉత్పత్తికీ గల వ్యత్యాసం తగ్గడమే కాక, భారతీయునికి ఇంజనీరింగ్ పరిశ్రమలో 'ఆటో మేషన్' యుగం, కూడా ప్రారంభమవుతుంది. ఈ యాంత్రాలవల్ల ఉత్పత్తి ఖర్చు తగ్గడమేగాక, సైకిళ్లు, ఫ్యానులు, మొదలైన వస్తువు ధరలు కూడా తగ్గే అవకాశం ఏర్పడుతుంది.

దేశంలో ప్రస్తుతం నెలకు 750 ఫీయట్ కార్లు తయారవుతున్నాయనీ, ఈ ఉత్పత్తిని రెండువేలకు పెంచడానికి వచ్చే ఒక పథకాన్ని హెచ్. ఎం. టి. సంస్థ ఈవరకే లక్షల ఉత్పత్తిదారులకు సమర్పించినట్లు శ్రీ రామచంద్ర వెల్లడించారు.

హెచ్. ఎం. టి. ఉత్పత్తిని వర్తమాన సంవత్సరంలో 2.2 కోట్లకు పెంచాలని, 1968—69 నాటికి 3.5 కోట్ల రూపాయలకు పెంచాలని. ప్రతిపాదించబడినదని ఆయన చెప్పారు. 1970 నాటికి ఈ ఫ్యాక్టరీ 5 కోట్ల రూపాయల విలువైన యాంత్రిక పరికరాలు తయారుచేసే శక్తి ఏర్పడగలదని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఆటోమేటిక్ యంత్రాల ఉత్పత్తికి ఒక అమెరికా సంస్థతోను, హారిజాంటల్ బోరింగ్ యంత్రాల ఉత్పత్తికి ఒక బెల్జియం సంస్థలోను, హెచ్. ఎం. టి. సంస్థ సాంకేతిక సహకార ఒప్పందం కుదుర్చుకొన్నదనిఆయన తెలిపారు.

హెచ్. ఎం. టి. సంస్థలో కార్మిక సమస్య లేమీ లేవని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఫ్యాక్టరీకి కార్మికుల సహకారం, మద్దతు పూర్తిగా వున్నవని, సంబంధాలు చాలా సౌహార్ద్ర పూర్వకంగా వున్నవనీ ఆయన అన్నారు.

విద్యార్థులకు శిక్షణ

బెంగుళూరు సింబోర్ (పూర్వపు కలంపెర్రీ (కేరళ), హైదరాబాద్‌లోని హిందుస్థాన్ యాంత్రిక పరికరాల ఫ్యాక్టరీలో దేశంలోని సాంకేతిక ముఖ్య సంస్థలకు చెందిన 24 మంది విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణా సౌకర్యాలు కలుగజేయాలని హెచ్. ఎం. టి. నిర్వాహక వర్గం నిర్ణయించింది. పై నాలుగు ఫ్యాక్టరీల్లోఒక్కొక్క దాంట్లో ఆరుగురు విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది.

ఈ శిక్షణ మూడు దశలుగా విభాగించబడింది. మొదటి దశలో ప్రాథమిక శిక్షణ, రెండవ దశలో కర్మాగారంలో ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించిన శిక్షణ, మూడవ దశలో కర్మాగారంలో కార్యకలాపాలను ప్రారంభించటం, అదుపు చెయ్యడంలో శిక్షణ ఉంటాయి.

భారత సాంకేతిక విద్యాసంస్థలలో మూడవ ఏడాది చదువుతున్న వారికి మొదటి దశ శిక్షణ, నాలుగవ సంవత్సరం వారికి రెండవ దశ శిక్షణ, అయిదవ సంవత్సరం వారికి మూడవ దశ శిక్షణ ఇవ్వబడుతుంది.

సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఇజ్రేల్‌చే రిజర్వు బలగాల సమాయత్తం

కైరో రేడియో వెల్లడి: ఉథాంట్ నాసర్‌తో జరుపబోయే చర్చలు క్లిష్టంగా వుండే సూచన

కైరో, మే 21:

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లోను, ఇజ్రేల్‌లోనుకూడా రిజర్వు దళాలతో సహా అన్ని దళాలు సమాయత్తం కావడానికి ఉత్తర్వులు జారీ అయినాయి. సమాయత్తం కావలసిందిగా రిజర్వుదళాలకు సైనికి అరబ్ రిపబ్లిక్ ప్రధాన సేనాధ్యక్షులు, వాయుధదళాల డిప్యూటీ కమాండర్ అయిన ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ హకీమ్ అమర్ ఉత్తర్వు లిచ్చారని కైరో రేడియో నేడు ప్రకటించింది. ఆ పై వివరాలేమీ తెలుపలేదు.

సంయుక్త అరబ్‌రిపబ్లిక్‌లో ఎదురు పరిస్థితి ఏర్పడిన కారణంగా రిజర్వు దళాలలో కొందరిని సమాయత్తం చేయటం జరిగిందని, గత రాత్రి టిల్‌అవీవ్‌లో ఇజ్రేల్ ప్రకటించింది.

అధ్యక్షులు నాసర్‌తో ఈ విషయం ఏ స్థితిని గురించి నేరుగా సంభాషణలు జరపటానికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సోమవారంనాడు న్యూయార్క్ నుంచి విమానంలో కైరో వెడుతున్నారు.

1956 లో వచ్చిన సూయజ్ సంఘర్షణ తర్వాత వచ్చిన సంఘర్షణలన్నింటికన్నా యిది తీవ్రమైనదని ఉథాంట్ అన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఇజ్రేల్‌గాని, మరేయితర అరబ్ రాజ్య రాజధానికి గాని వెళ్లరని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

రిజర్వు బలగాలతోపాటు అన్ని రకాల సాయుధ దళాలనుఅరబ్ రిపబ్లికు, ఇజ్రేల్‌లు ఆయత్తపరచడంతో ఉభయదేశాల సైనిక మోహరింపు తారస్థాయిని చేరుకున్నట్లయిందని పి. టి. ఐ. విలేకరి విల్ఫ్రెడ్‌రాజరన్ తెలియజేస్తున్నారు.

మధ్య ప్రాచ్యంలో ఏదో ఒక రకమైన శాంతిపరిరక్షణ యంత్రాంగాన్ని అట్టి పెట్టడానికి పాశ్చాత్య దేశాలు ఉథాంట్‌ను లీప్రేంగా ఒత్తిడి చేస్తున్నాయి.

సంయుక్త అరబ్‌రిపబ్లికు వైపునుంచి గాజాపట్టనుంచి సమితి శాంతిదళాన్ని ఉపసంహరించాలన్న తన నిర్ణయంపై అధ్యక్షులు నాసర్ పట్టుబట్టివున్నందున ఆయనతో సంభాషణలు ఉథాంట్‌కు చాలా క్లిష్టంగా వుండగలవు.

సమితిదళాలను ఉపసంహరించ మానికి పథకాలకు తుదిరూపం యివ్వబడుతున్నది. ఉపసంహరణ జరిగితే, పటకొండ సంవత్సరాల తర్వాత మొదటిసారిగా అరబ్ రిపబ్లికు, ఇజ్రేల్‌దళాలు నేరుగా తలపడటం, దానివల్ల ప్రమాదకరమైన చిక్కులు ఏర్పడటం జరుగుతుంది.

పరోక్షపు పన్నుల తగ్గింపు

ఉత్పత్తి పెంపునకు తోడ్పడగలదని సూచన

న్యూఢిల్లీ, మే 21: మూడు వందల కోట్ల రూపాయల మేరకు పరోక్షపుపన్నులు తగ్గించటం వల్ల పది శాతం మేరకు పారిశ్రామికోత్పత్తి పెరుగుతుందని, అయిదు శాతం మేరకు ధరలు తగ్గుతాయని భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్యకు సంబంధించిన ఆర్థిక, శాస్త్రీయ పరిశోధన సంస్థ తెలియ చేసింది.

ద్రవ్యోల్బణ తీవ్రత తగ్గేవరకు ప్రభుత్వం అభివృద్ధి పెట్టుబడులకు [illegible] రాయి కనుక ఈ మేరకు [illegible] సంస్థ కోరుతున్నది.

కాంగ్రెసును పటిష్టం చేయడానికి చర్యలు

పార్లమెంటరీ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 21: ఎన్నికల తరువాత ఉద్భవించిన నూతన రాజకీయ వాతావరణంలోను, పార్లమెంటులో దాదాపు సమాన వుజ్జీగా ఉన్న ప్రతిపక్షాలతో వ్యవహరించటానికి వీలుగానూ పార్టీని పటిష్టం చేయటానికి చర్యలు గైకొనాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడు నిశ్చయించింది.

పార్లమెంటు సమావేశాల సమయంలో పార్టీ కార్యవర్గం, రెండుసార్లు సర్వ సభ్య సమావేశం ఒకసారి జరగాలని కూడ నిశ్చయించారు.

కార్యవర్గం సమావేశాలలో ఒకటి మంగళవారంనాడు జరుగుతుంది. ఆ రోజున ఆయా మంత్రులతో ప్రత్యేకాంశాలపై చర్చ జరుగుతుంది. సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం పూట జరుగుతుంది.

స్థాయీ సంఘాలను పటిష్టం చేసి పొరుబడ్డమైన ప్రాతినిధికపై పునర్వ్యవస్థీకరించాలని, స్థాయీ సంఘాలలో కురుకుగా పనిచేసే సభ్యులకు లోక్‌సభలో ఆయా విషయాలపై ప్రసంగించడానికి ముందుగా అవకాశం యివ్వాలని కూడా నిర్ణయం జరిగింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన పార్లమెంటరీ నాయకురాలు ప్రధాని శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ, పార్లమెంటరీ పార్టీకి, కాంగ్రెసు సంస్థకూ తోడ్పడటానికి సరిపోవ విభాగాన్ని ఏర్పాటు చేసే విషయం తాము కాంగ్రెసు అధ్యక్షునితో చర్చించగలమని అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ అధికారులు సిద్ధం చేసిన నివేదికపైనే నేడు జరిగిన రెండున్నర గంటల చర్చలో ప్రధానంగా చర్చ జరిగింది.

రాష్ట్రపతి ఎన్నికవంటి అతి ముఖ్య సమయంలో సీనియర్ సభ్యులు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ రాజధానిలో లేకపోవటం కాంగ్రెసుపార్టీలో డా. త్రిగుణసేన్‌ను జేర్చుకొనటం పై కూడ నేడు చర్చింపబడినది. ఈ రెండు అంశాలపై సీనియర్ సభ్యుడు శ్రీ బాబూభాయ్‌చినాయ్ నాయకురాలికి లేఖ వ్రాశారట.

పార్టి నాయకురాలికి, ప్రధాన సచేతకుకు తెలిసిన ఆనంతరమే తాము మనీలాకు వెళ్ళినట్లు శ్రీమతి పండిట్ వివరించారట. తమకు ప్రతి సంవత్సరం ఫిలిప్పైన్స్‌నుండి ఆహ్వానాలు వస్తున్నాయనీ, ప్రతిసారీ వెళ్ళటం వాయిదావేయటం బాగుండదనీ భావించటం వలనను, యీసారి అటు జరిగిన ఉత్సవం వాయిదా వేయటానికి కూడ వీలు లేనందువలనను తాము మనీలాకు వెళ్ళినట్లు శ్రీమతి పండిట్ వివరించారట.

డా. త్రిగుణసేన్ కాంగ్రెసు టికెట్ పై రాజ్యసభకు ఎన్నికైనందున ఆయనను కాంగ్రెసుపార్టీలో చేర్చుకొనే సమస్య ఉత్పన్నం కాలేదని ప్రధాని అన్నారట.

రెండు సమస్యలు యింతటితో పరిష్కారం అయినట్లు భావించారు.

విజయవాడ, మే 21: పేటెంట్ విధానాన్ని ఒంటిగంట సమయంలో అసెంబ్లీలో అగ్నిప్రమాదం సంభవించి 12 ఇండ్లు కాలిపోయినవి. అగ్నిప్రమాద దళంవారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

దేశీయ వైద్యం అభివృద్ధి

మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వివరణ

న్యూఢిల్లీ, మే 21: దేశీయ వైద్య విధానాల అభివృద్ధికిగాను నాల్గవ పంచవర్ష ప్రణాళికలో పదికోట్ల రూపాయలు కేటాయించారు. మూడవ ప్రణాళికలో కేటాయించిన మొత్తం తొమ్మిది కోట్లు మాత్రమే.

ఈ ఏడాది ఆయుర్వేదం, యునాని వైద్య విధానాల అభివృద్ధికి కేంద్ర పథకాల క్రింద 27వ్వరలక్షల రూపాయలు ఖర్చు చేయగలరని కూడా కేంద్ర ఆరోగ్య శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నేడు జాతీయ వైద్య సంఘం వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. దేశీయ వైద్య విద్యాబోధనలో కూడా ఒకే స్థాయి ప్రమాణాల పథకం కృషి జరుగగలదనికూడా ఆయన వివరించారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు ఆయుర్వేద, యునాని వైద్యులను వినియోగించు కొనడాన్ని గురించి త్వరలో ఒక విద్వద్గోష్ఠి జరుగగలదని కూడా ఆయన వెల్లడించారు.

న్యూఢిల్లీ, మే 21: సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణన్, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాను అకాడమీ ఉపాధ్యక్షులుగా నామినేట్ చేశారు.

డాక్టర్ జాకీర్ హుసేన్ నుంచి అకాడమీ ఉపాధ్యక్ష పదవిని శ్రీ చాగ్లా స్వీకరించారు.

ఎరువులకు సబ్సిడీ రు 19 కోట్లకు తగ్గింపు

ప్రభుత్వ నిర్ణయం: ధరలు పెరిగినా వ్యవసాయోత్పత్తి దెబ్బతినదని భావన

న్యూఢిల్లీ, మే 21

1967-68 తాత్కాలిక బడ్జెట్‌లో ఎరువులకు ఇచ్చిన 17 కోట్ల రూపాయల సబ్సిడీని, కేంద్రప్రభుత్వం 19 కోట్లకు తగ్గించింది మే 25 వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టబడే బడ్జెట్‌లో ఈ తగ్గింపు ప్రతిఫలితం కాగలదని భావించబడుతున్నది.

నవ్వడిలో 38 కోట్ల రూపాయలు తగ్గించటంవల్ల వివిధరకాల ఎరువుల ధరలు ఏప్రిల్‌నుంచి పెరిగినట్లు గుర్తించబడింది.

దేశంలో ఎరువులకున్న అవసరంలో చాలా భాగం, ముఖ్యంగా అధిక రాలుబడి రకాల ధాన్యాలను ప్రవేశపెట్టిన అనంతరం, తీరక పోవటంవల్ల ఈ సబ్సిడీ తగ్గింపు గాని, ఎరువుల ధరల పెరుగుదలగాని, వ్యవసాయోత్పత్తిపై వ్యతిరేక ప్రభావాన్ని కలుగజేయనని ప్రభుత్వం భావిస్తున్నది.

అంతేకాక, వ్యవసాయ వస్తువుల ధరలు పెరగడంవల్ల ఎరువులకు అధిక ధరలు చెల్లించగల స్థితిలో రైతులు యున్నారు వున్నట్లు భావించబడుతున్నది.

గంధకం, రాక్‌ఫాస్ఫేట్ మొదలైన దిగుమతి అయే ముడి పదార్థాలు రూపాయివిలువ తగ్గింపు అనంతరం పెరగటమే ఈ 19 కోట్ల రూపాయల సబ్సిడీని ఎస్తుతానికి అనుమతించటానికి ప్రధాన కారణం.

రూపాయి విలువ తగ్గింపు అనంతరం పెరిగిన పొటాషియం యూరియాల్ ధరలో 50 శాతాన్ని 'రద్దు' చేయడానికి నాలుగు కోట్ల రూపాయలు సబ్సిడీగా యివ్వబడుతున్నది. మిగతా 15 కోట్ల రూపాయలు కేంద్ర ఎరువుల నిధినుంచి సరఫరా అయే విదేశీ, స్వదేశీ ఎరువులకు యివ్వబడుతుంది. (యు. ఎస్. ఐ)

మాపు ఆస్తిలో కోడలి వాటా

పంజాబ్ శాసనసభ్యుల సంఘం సిఫార్సు

చండీఘర్, మే 21—స్త్రీలకు తండ్రి ఆస్తిలో భాగం కాక, మామగారి ఆస్తిలో భాగం వచ్చే విధంగా చట్టాన్ని రూపొందించవలసిందిగా పంజాబు రాష్ట్ర, ప్రభుత్వానికి రాష్ట్ర, శాసన సభ్యుల సంఘం సలహా యిచ్చింది.

1956 హిందూ వేర్పాటు చట్టం ప్రకారం స్త్రీలకు తండ్రి ఆస్తిలోనే భాగం వుంటుంది.

హిందు వేర్పాటు చట్టంలోని ఆంశాలు పరిశీలించవలసిందిగా 1966 సంవత్సరంలో అప్పటి రెవిన్యూ మంత్రి గ్యాని కార్తార్ సింగ్ అధ్యక్షతలో నియమించబడిన సంఘం తమ నివేదికను నిన్న శుక్రవారం విధాన సభకు సమర్పించింది.

అయితే ఈ విధంగా కోడలికు భాగం ఇవ్వటం వ్యవసాయభూములకేచెందవలసి, ఇతర స్థిరాస్తులకు చెందరాదనీ గూడ ఈ సంఘం సిఫార్సు చేసింది.

హిందు వేర్పాటు చట్టం ప్రకారం భూములు లేక పంటలే చేస్తే ఒక్కొక్కరికి వివిధ గ్రామాలలో భూములు వుండటం సంభవించి వ్యవసాయం కష్టతరం అవుతుందని, భూమి విభజింపబడుతుందనీ తులాతనవలుగాఆసంఘం అభిప్రాయపడింది.

పంచాయితీల ద్వారా సంక్రమించిన ఆస్తిని పురుషులుగాని, స్త్రీలుగాని విక్రయించటానికి అధికారం వుండాలని ఈ సంఘం పేర్కొన్నది.

ఆస్తుల వేర్పాటు సమస్య రాష్ట్ర, జాతీయ స్థాయిలో వస్తుంది కాబట్టి ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయవచ్చును. హిందూ వేర్పాటు చట్టంలో రాష్ట్రం చేసిన చట్టానికి వివాదం వస్తే, రాష్ట్రపతి ఆమోదంవరకు ఆగవలసి వుంటుంది.

ఈ సంఘంలోని ఇద్దరు సభ్యులు సూతాన సిఫార్సులకు అభ్యంతరం చెబుతూ, కొడుకులతోబాటు కూతుళ్లకు కూడ ఆస్తి చెందాలన్న మూల సూత్రానికే భంగం కలుగుతుందని అన్నారు.

రాజధానిలో రష్యన్ చలన చిత్రోత్సవం

హైదరాబాద్, మే 21: ఆంధ్రప్రభుత్వం ఆధ్వర్యాన వారంరోజులపాటు జరిగే సోవియట్ చలన చిత్రోత్సవానికి మే 26వ తేదీన ఇక్కడ దిలీచుకీ టాకీసులో సమాచార మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. సమాచార, ప్రజా సంబంధాలశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సభకు అధ్యక్షత వహిస్తారు.

ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు సోవియట్ రష్యా చలనచిత్ర ప్రతినిధి వర్గం మే 26వ హైదరాబాద్ వస్తున్నది.

ధాన్యం కొనుగోలు ఏజెంట్లు

లైసెన్సులుగల అందరు షిల్లర్లు నియామకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 21: ధాన్యం మిల్లుల చట్టం ప్రకారం షెల్లర్—హుల్లర్ మిల్లులు నడపడానికి నక్రమమైన లైసెన్సులుకల వారందరిని కంట్రోలు ధరకు, నిల్వదారులకు ఉత్తర్వు చేసిన ప్రకారం ధాన్యం కొనడానికి ఏజెంట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామినేట్ చేసింది.

విజయవాడలో ఉష్ణోగ్రత:

విజయవాడ మే 21— విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 116 డిగ్రీలు ఉన్నది.

ఏజంట్లు కావలెను

మారిన్టువాలు పరికరాలు సెల్సు కమీషన్‌పద్ధతిపై, అర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. ఉచితకేటలాగులకు వ్రాయండి.

Sarita Co., 108/C, Sitaram Poddar Marg, Bombay—2.

కావలెను

సంగీతము, భరత నాట్యము, నేర్చగల సమర్థులైన ఉపాధ్యాయులు కావలెను. దరఖాస్తులు 5—6—1967 తేదీలోగా చేరవలెను.

కార్యదర్శి,
బాలానంద కేంద్రం
గుంటూరు—4.

దక్షిణ రైల్వే

గుంతకిల్లు డివిజన్

టెండరు నోటీసు నెం; 2/67

1. ఈ క్రింద తెలిపిన పనికిసీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. అవి తేది 5—6—67న సా: 3 గం: వరకు అందుకొనబడి, అదేదినము సా: 3—30 గంటలకు తెరువబడును.

పనిపేరు: సెక్షన్ నెం.11 గంతకల్లు (చేరిక) నుండి ధర్మవరం (పశ్చి) వరకువున్న "సైజుకంటే తక్కువ పరిమాణం గల నునిబొగ్గు బూడిదను కొనగోలు చేయుట మరియు తీసికొనిపోవుట.

ధరావత్తు సొమ్ము:2000/--

2. టెండరు ఫారముల ఖరీదు రు. 5/— డివిజనల్ సీనియర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికిగాక దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టర్‌కుగాని చెల్లించి పొందిన రశీదును టెండరు ఫారములప్లయికై పంపబడు దరఖాస్తునకు జతపర్చి పంపవలెను. (ఈ డబ్బు తిరుగు జమరాదు.)

3. టెండరుఫారములు 3—6—67తేదీన మ: 12 గంటలవరకు జారీచేయబడును.

4. ధరావత్తుసొమ్మును డివిజనల్ సీనియర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి చెల్లించుటకు ఆఖరు తేది మరియు కాలము 3—6—67 మ: 3 గంటలు.

డివిజనల్ సూపరింటెండెంట్,
(వర్క్సు)/గుంతకల్లు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

విశాఖపట్నం సమీపమున గాజువాక సబ్‌స్టేషన్‌వద్ద "స్ట్రక్చర్ పాండేషనులువేయుట మరియు (ట్రాన్స్) ఫార్మర్ ప్లింత్స్ కాస్టింగ్ చేయుట"కు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములు క్రింద యివ్వబడినవి:—

కంట్రాక్టు తరహా:— ఎల్. ఎస్.
కంట్రాక్టు కాలపరిమితి:—2 నెలలు.
ధరావత్తు సొమ్ము:—6,250/—

టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము (సివిల్ అండ్ డిజైన్స్), ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు, "జెల్లవిస్టా" కెదురుగా, కైరతాబాద్, హైదరాబాద్—4 నకు 15—6—1967 తేదీన మ 3 గంటలలోగా చేరునట్లు పంపవలయును. సదరు టెండర్లు అదేరోజు మ 3—30 గంటలకు ఈ క్రింది నంతకపు దారువిచేగాని వారి ప్రతినిధిచేగాని హాజరుకాదలచిన టెండర్ల సమక్షమున తెరువబడును. సీలువేసిన కవరుపై భాగమున "Tenders for ay-ing of Structure Foundations an Casting of Transformer Pli ths at Gazuwaka Substation" అని స్పష్టముగా వ్రాయవలయును.

అనర్హగల టెండరర్లు టెండరు స్పెసిఫికేషన్లకు సూపరింటెండింగ్ ఇంజనీరు(సివిల్ అండ్ డిజైన్స్) "జెల్లవిస్టా" కెదురుగా కైరతాబాద్, హైదరాబాద్—4వారికి 29.5.67 మొదలు 15—6—1967 సా: వరకు వ్రాత పూర్వకమైన దరఖాస్తు దాఖలుపర్చి ఫారములు పొందవలయును. ఒక్కొక్క టెండరు షెడ్యూలుఖరీదుకుగాను సేలు టాక్సు తోసహా రు 20—60 పైసలను క్రెడిట్‌చేసిన డిపాండు డ్రాఫ్టు ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) (ట్రాన్స్‌మిషన్‌లైన్ కన్‌స్ట్రక్షన్, విశాఖపట్నం వారిపేరున "డ్రా"చేసి ప్రతి దరఖాస్తుకు జతపర్చవలయును. క్రాస్ చేసిన డిపాండు డ్రాఫ్టు స్టేట్ బ్యాంక్ హైదరాబాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక వాటి బ్రాంచిల మీదుగా లేక ఏ యితర షెడ్యూల్డు బ్యాంకు మీదుగా చైనను, స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా, విశాఖపట్నంలో చెల్లింపబడునట్లు "డ్రా"చేయవలెను. పైడిమాండు డ్రాఫ్టులేకుండా టెండరు స్పెసిఫికేషన్లకై దాఖలుగు దరఖాస్తులు పరిగణింపబడవు. పని ఆర్డర్లు, చెక్కులు అంగీకరింపబడవు. ఒక సారి చెల్లించిన టెండరు షెడ్యూలు ఖరీదు తిరిగి ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. ఆలస్యముగా వచ్చినట్టియు మరియు సక్రమముగా సీలువేసి పంపకున్నను, లేక డిపార్టుమెంటు వారిచే జారీచేయబడు ఫారములలో కాకుండగను, దాఖలగు టెండర్లు నిరాకరింపబడును. ఏ టెండరునుగాని లేక అన్నింటిని ఏ కారణము లెలుపకయే నిరాకరించుటకు ఈ క్రింది నంతకపు దారునికి పూర్తిహక్కుగలదు.

(సం.) సి రామచంద్రారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
(సివిల్ & డిజైన్స్)
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు,
కైరతాబాద్, హైదరాబాద్—4.
ఫోనెట్:—34739.

తైమూర్ నిధులకై రష్యాలో అన్వేషణ

న్యూఢిల్లీ, మే 20 : 14, 15 శతాబ్దాలలో అతివీర భయంకరుడుగా పేరు పొందిన తైమూరు దాచి పెట్టిన నిధినిక్షేపాలను కనుగొనాలని సోవియట్ శాస్త్రవేత్తలు నిశ్చయించుకున్నారు.

కేంద్ర ఆసియాలోని పూర్వపు సమర్కండ్‌లో ఒక చోట తైమూర్ తన నిధులను నిక్షేపం చేశాడని గాథలు చెబుతున్నాయి. శతాబ్దాల క్రిందట నిర్మితమైన ఈ నగరం క్రింద నిర్మితమైన సొరంగ మార్గాలను కనుగొనాలని, శాస్త్రవేత్తలు ఉద్దేశిస్తున్నట్లు టాస్ వార్తా సంస్థ తెలియ జేసింది.

తైమూర్ కోటకు, నగరం శిల్ప కేంద్రమైన రెజిస్తాన్‌కు మధ్య గల భూగర్భ మార్గాన్ని, ప్రాచీన గాథల ఆధారంగా నిర్ణయించటానికి పురాతత్వశాస్త్రవేత్తలు ఇప్పుడు కృషి చేస్తున్నారు. ఈ మార్గంలోనే తైమూరు తన నిధులను, సైనిక పరికరాలను దాచినట్లు విశ్వసించబడుతున్నది.

నగరంలో భూగర్భ మార్గాల్లో ఒకటి సమర్కండ్‌లోని పాలకుల సమాధుల క్రింది నుంచి, నగరంలోని అత్యంత పురాతన ప్రాంతమైన అప్రాసియాబ్ వద్దకు పోయిందని శాస్త్రవేత్తలు ఈ వరకే కనుగొన్నారు.

తైమూరు నిధుల కోసం సాగుతున్న ఈ అన్వేషణలో పురాతత్వ శాస్త్రవేత్తలకు భూగర్భ శాస్త్రవేత్తలు తోడ్పడుతున్నారు.

—:o:—

సాధారణ భీమా జాతీయీకరణ

కాంగ్రెసు తీర్మానంపై సం. పి. ల విమర్శ

న్యూఢిల్లీ, మే 20 : ధరలను అదుపులో తేవడంలో వైఫల్యాన్ని ఆర్థిక రంగంలో ప్రభుత్వం పరాజయాలను కప్పిపుచ్చుకొనేటానికే, సాధారణ భీమాను జాతీయం చేయాలని కాంగ్రెసు కార్య వర్గం తీర్మానం చేసిందని పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ఎస్. ఎన్. కోటారి, వి. కె. బోర్జియా నేడు విమర్శించారు.

సాధారణ భీమా పథకంలో పోటీ అంటూ లేక పోతే ఆ రంగంలో సామర్థ్యం తగ్గిపోయిందని ఒక ప్రకటనలో వారు అన్నారు. సాధారణ భీమావ్యాపారంలో జరుగుతున్నమోసాలను నివారించటానికి జాతీయం చేయటం మార్గం కాదు. జాతీయం చేయటం వల్ల ప్రభుత్వపు గుత్తాధిపత్యం, ధనం చెల్లింపులో జాప్యం పెరగటం జరుగుతుందని వారు విమర్శించారు.

ప్రకటన

స్థానము: 1964. సెం: 1522
పున: ప్రారంభం: జూన్ 2వ తేది
శాంతా ట్యూటోరియల్ కాలేజీ.
బ్రాంచీలు, గుంటూరు—2.
బాల, బాలికల కళాశాలు (4, 5రైన్సు, ఇంగ్లీషు. మీడియం కాలేజీ (4వ రైము) లేబరేటరీ, హాస్టలు గలవు.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50
(1) కొక్కోక శాస్త్రం (2) సుహాగ్రాత్
(3) చుంబన పద్ధతులు (4) 84 ఆసనములు (5) రహస్య ఘాటాల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ్ ఆదనం. ఇంగ్లీషులో వ్రాయుండి.
SULEKHA TRADERS
(APD-7 Beat No 13 Aligarh.

నాంకేతిక విద్యా విషయము

రేడియో ఇంజనీరింగ్ కోర్సు ద్వారా ప్రభుత్వ ఇండస్ట్రియల్‌స్కూలు సర్టిఫికేటు మరియు లండన్ డిప్లొమా పరీక్షకు హాజరు కావచ్చు. మంచి ఉద్యోగాలు దొరకే అవకాశం గలదు. 20 యేండ్ల అనుభవంతో దక్షిణ ఇండియాలోని యీ ప్రముఖసంస్థ తక్కువ కోచింగు యివ్వగలదు. National Radio Television Institute (Govt Recogd) Venkatesa Agraharam, Near Tank Mylapore (పోస్టుపెట్టె 550పై)

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశరంజన్" ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామారి, అటుపై వల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభం పొందినవారు 1000పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.
Nath Ayurveda Bhawan (65)
P. O. Katri Sarai Gaya)

కావలెను

సి.బి. యం.జూనియర్ సెకండరీ అండ్ ట్రెయినింగ్ స్కూలుఫర్ ఉమెన్, కాకినాడలో తేది 1—7—1967నుండి పనిచేయుటకు (1) లెక్కలు, బి.ఇడి. ఉపాధ్యాయిని, (2) గ్రేడు II తెలుగు పండితునకు తగిన అర్హతలుగల ఒక తెలుగు పండితురాలు, (3) తగిన అర్హతలుగల ఒక డ్రాయింగు ఉపాధ్యాయిని కావలెను. ప్రభుత్వముచే ప్రకటింపబడిన జీతము, కరువు బత్తెము వగైరా యివ్వబడును. అభ్యర్థినులు తమ దరఖాస్తులను కరస్పాండెంటునకు తేది12—6—67 లోగా పంపుచు, దానివికలు కాకినాడ డి.ఇ.ఒ.గారికి కూడా పంపవలెను. (సం) జెస్సీ రోజర్, కరస్పాండెంటు, సి.బి.యం. జూనియర్ సెకండరీ అండ్ ట్రెయినింగు స్కూలు ఫర్ ఉమెన్, కాకినాడ, తూ. గోదావరి జిల్లా.

మనిలాలో సంఘర్షణలు

32 మంది మృతి

మనిలా, మే 21: లాపిడూంగోలులయా అని పిలువబడే మత—రాజకీయ పక్షానికి చెందిన సభ్యులకు పిలిప్స్ జాతీయ పోలీసు దళం సభ్యులకు నేటి ఉదయం జరిగిన సంఘర్షణలో 32 మంది మరణించారు. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఒకపోలీస్‌కానిస్టేబిల్ మరణించాడని, ఇద్దరు గాయపడ్డారని పోలీసు వార్తల వల్ల తెలుస్తున్నది. ఈ లాపిడూంగ్ సులయా పక్షానికి 80 సంవత్సరాల వయస్సుకల పరెటెన్‌డెలస్ సంతోష్ నాయకుడు. అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ రాజీనామా చేయాలని, ఫిలిప్పీన్ సాయుధ దళాలు ఆయుధాలను విసర్జించాలని ఈయన కోరుతున్నాడు. నిన్న ఈ పార్టీకి చెందిన 500 మంది సభ్యులు సంతోష్ భవనంలో సమావేశమైనారు.

ఈ పార్టీ సభ్యులు అధ్యక్షుని భవనం వద్దకు పూర్తిగింపుగా వెళ్ళాలని తలపెట్టారు కాని, తర్వాత వాయిదా వేసుకున్నారు. ఒక జీపు సంతోష్ ఇంటిమీదుగా వెడుతూ లాపిడూంగ్ సులయావర్గ సభ్యులు ఒకరిని ఢీ కొన్నవుడు ఘర్షణ ప్రారంభమయింది. ఈ పార్టీ సభ్యులు జీపు డ్రయివరును చెన్నంటగా, అతడు సమీపంలోని ప్రభుత్వ సైనికుల సహాయం కోరాడు.

ఆరు గంటల నేపు పోరాటం అనంతరం ఈ వర్గం సభ్యులు ప్రభుత్వ సేవలకు లొంగి పోయారు.

—:o:—

కనీస వేతనాల సలహా సంఘం

సభ్యులుగా వి వి. సుబ్బారెడ్డి, కె. రామచంద్ర రెడ్డి

హైదరాబాద్, మే 20—ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలిలో సభ్యులుగా శ్రీయుతులు కె. రామచంద్ర రెడ్డి (ఎం. ఎల్. సి.) శ్రీ వి. వి. సుబ్బారెడ్డిలు నియమించబడ్డారు. వీరు శ్రీయుతులు జి. వి. సుధాకరరావు, శ్రీ జి. సంజీవరెడ్డి స్థానే నియమించ బడ్డారు.

భారత్ పై దాడికి మళ్లీ చైనీయుల సన్నాహాలు?

అట్టావా, మే 21 :

చైనీయులు మళ్లీ భారత్ పై పట్టిడి తెచ్చే అవకాశాలు కలవని ఇక్కడి పెకింగ్ విదేశ విధానాన్ని గురించి అధ్యయనం చేస్తున్న విద్యార్థులు ఊహిస్తున్నారు.

చైనాలో ఉద్యోగుల ఏరివేత కార్యక్రమం వల్ల, బయటవారికి చైనా సైనిక బలాన్ని గురించి ప్రదర్శించ వలసిన ఆవశ్యకత ఏర్పడినట్టు చైనా ప్రభుత్వం భావిస్తున్నది. ఉదాహరణకు టిబెట్ రాజకీయంగా కల్లోలానికి గురిఅయింది. తమ సైనిక పర్యటనను పెంపొందించడంలో చైనా అనిశ్చితంగా వుండడాన్ని తిరుగు బాటుదారులు తమకు అవకాశంగా తీసుకున్నారు.

ఇప్పుడు టిబెట్టులో 150000 ఎర్ర సైన్యంతో 14 డివిజన్లు కలవని విశ్వసించబడుతున్నది. రెండు వారాలలో దాడి జరుపడానికి వీలుగా ఈ సైన్యాన్ని సమీకరించేందుకు తగిన విధంగా రహదారులను నిర్మించారని సైనిక పరిశీలకుల వలన తెలుస్తున్నది.

ఇటువంటిదాడికుల లక్ష్యాలు రెండు. ఒకటి చైనాలో ఆంతరంగికంగా విజేదాలు ఎంతగా వున్నప్పటికీ, పెద్దఎత్తున సైనిక చర్యలు జరిపే సామర్థ్యం దానికిగలదని భారత్‌కు, ఇతర పెద్ద పొరుగు దేశాలకు హెచ్చరిక చేయడం. దాడిజరపడం ద్వారా చైనీస్ ప్రజలను సమైక్యపరచడం రెండవ లక్ష్యం.

కాగా ఆసియాలోని దేశాలపై తన ప్రభావాన్ని, ఆధిపత్యాన్ని వాంఛిస్తున్న చైనాకు స్వేచ్ఛాయుత, సమైక్య భారతదేశం ఒకశాశ్వత సవాలుగా పరిణమించింది.

హిమాలయాలలో ఎక్కడోవున్న జాతీయ విమోచన దళానికి మద్దతు రూపంలో ఈ దాడి సంభవించగలదని భావించబడుతున్నది. చైనా భారత్‌పై దాడికి ప్రయత్నించవచ్చునని భయపడడానికి అంతగా కారణం కనపడదు. అయితే భారత్‌లో వేర్పాటు వుద్యమాలను ప్రోత్సహించి, సరిహద్దులలో స్వల్ప ప్రమాణంలో విమోచన యుద్ధాలను ప్రోత్సహించడం ద్వారా భారత్‌కు ప్రస్తుతం గల ఇబ్బందులను అవకాశంగా తీసుకోవాలని చైనా ప్రయత్నిస్తున్నట్టు వూహించబడుతున్నది. సిక్కిం, భూటాన్‌లు ఇందుకు లక్ష్యాలుగా తరచు పేర్కొనడం జరుగుతున్నది.

పాకిస్తాన్‌లోని చైనీస్ బృందం కూడా వేర్పాటు ఉద్యమాలకు తోడ్పాటు నిస్తున్నట్టు తెలుస్తున్నది.

చైనాతో సఖ్యతకు ఒప్పందం కుదుర్చుకోడానికి అమెరికా సిద్ధపడవచ్చునని, దీనివల్ల భారత్ శత్రువులకు విఘాతం కలుగ వచ్చుననికూడా ఇటీవల భారతీయ దౌత్య ప్రతినిధులు కొంత భయాన్ని వ్యక్తపరుస్తున్నారు. అయితే చైనా పట్ల తాను ఇంతవరకు అవలంబిస్తూ వచ్చిన కఠిన విధానాన్ని కొంత సడలించాలన్న విషయం అమెరికా పరిశీలిస్తున్నట్టు ఇటీవల వచ్చిన సూచనలనుబట్టి, పై విధంగా చెప్పడం కేవలం అతిశయోక్తి మాత్రమేనని కూడా భావించ బడుతున్నది.

(నాఫెల్)

—:—:—o—

ఇటలీతో భారత్ వాణిజ్యాభివృద్ధి

ఇటలీ అనేక సదుపాయాల కల్పన

న్యూఢిల్లీ, మే 21: భారతదేశపు సరుకులు యింతోధికంగా ఇటలీకి ఎగుమతి జరుగటానికి ఇటలీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొనబోతున్నదని భారత్ ఇటలీ సంయుక్త వాణిజ్య సంఘ సమావేశంలో ఇటలీ ప్రతినిధి వర్గం నేడు పేర్కొన్నది.

భారతీయ ఎగుమతి వ్యాపారస్థులకు సమాచారం అందజేయటానికి వీలుగా బొంబాయిలో ఇటలీ నిధేశ వాణిజ్య కార్యాలయం ఏర్పాటు చేయటం గూడా యీ చర్యలలో ఒకటి. 1967 లోను, 1968లోను ఇటలీలో జరిగే ప్రదర్శనలలో భారతీయ వ్యాపారస్థులకు ఉచితంగా ఇటలీ ప్రభుత్వం స్థలం కేటాయిస్తుంది.

చర్మం, నార, ఇంజనీరింగ్ పరిశ్రమలలోని ఆధునిక పద్ధతులలో భారతీయ నిపుణులకు ఇటలీ నిపుణులు శిక్షణ యివ్వటానికి ఏర్పాట్లు జరిగే విషయం గూడ పరిశీలనలో వున్నది.

భారతీయ ఇటలీ సంయుక్త సంఘ సమావేశం 1968 మధ్యలో జరపాలని గూడ నిశ్చయించారు.

—:o:—

శ్రీ టి. శేషాచారి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20— శ్రీ టి. శేషాచారి భారత వైద్య మండలిలో సభ్యుడుగా 1967 ఫిబ్రవరి 23వ తేదీనుండి మరో సంవత్సరంపాటు నియమించారు.

ప్రిన్సిపాల్ పై విద్యార్థుల రాళ్లవర్షం

కాన్పూర్‌లో సంఘటన

కాన్పూర్, మే 21— స్థానిక పి.పి.ఎన్. ఇంటర్ కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు ప్రధానాధ్యాపకునిపైన, ఇతర అధ్యాపకులపైన విచక్షణా రహితంగా రాళ్లు రువ్వారు. అధ్యాపకులు ఆ రాళ్ళవర్షం నుంచి ఎలాగో తప్పించుకుని ప్రధానాధ్యాపకుని కార్యాలయంలోకి వెళ్ళగలిగారు. ప్రధానాధ్యాపకునకు మాత్రం వెన్నుమీద రాయి దెబ్బ తగిలింది.

పోలీసులు వచ్చేలోగా విద్యార్థులకళాశాలకు బారీ నష్టం కలిగించారు. తలుపులు, కిటికీలు పగులగొట్టారు. గదులయాన్ని, లాబొరేటరీలను ధ్వంసం చేశారు.

మొదటి టర్మ్ పరీక్షలలో వచ్చిన మార్కులలో నిమిత్తం లేకుండా సంవత్సరాంత పరీక్షా ఫలితాలు ప్రకటించాలని విద్యార్థులు కోరారు.

ప్రధానాధ్యాపకుడు పరీక్షా ఫలితాల ప్రకటనను నిరవధికంగా వాయిదా వేశారు.

—:o:—

జూన్ 20 వ తేదీన అసెంబ్లీ పారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21 : ఆంధ్రప్రదేశ్ శాసన సభ బడ్జెట్ సమావేశం జూన్ 20వ తేదీ నుంచి జూలై ఆఖరు వరకు జరుగుతుందని భావించబడుతున్నది.

ఈ సమావేశంలో బడ్జెట్‌తో పాటు, గోవధ నిషేధానికి సంబంధించిన బిల్లుతో సహా పెక్కు అవధికార, అధికార బిల్లులు పరిశీలింపబడతాయి.

ఇటలీతో భారత్ వాణిజ్యాభివృద్ధి

ఇటలీ అనేక సదుపాయాల కల్పన

న్యూఢిల్లీ, మే 21: భారతదేశపు సరుకులు యింతోధికంగా ఇటలీకి ఎగుమతి జరుగటానికి ఇటలీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొనబోతున్నదని భారత్ ఇటలీ సంయుక్త వాణిజ్య సంఘ సమావేశంలో ఇటలీ ప్రతినిధి వర్గం నేడు పేర్కొన్నది.

భారతీయ ఎగుమతి వ్యాపారస్థులకు సమాచారం అందజేయటానికి వీలుగా బొంబాయిలో ఇటలీ నిధేశ వాణిజ్య కార్యాలయం ఏర్పాటు చేయటం గూడా యీ చర్యలలో ఒకటి. 1967 లోను, 1968లోను ఇటలీలో జరిగే ప్రదర్శనలలో భారతీయ వ్యాపారస్థులకు ఉచితంగా ఇటలీ ప్రభుత్వం స్థలం కేటాయిస్తుంది.

చర్మం, నార, ఇంజనీరింగ్ పరిశ్రమలలోని ఆధునిక పద్ధతులలో భారతీయ నిపుణులకు ఇటలీ నిపుణులు శిక్షణ యివ్వటానికి ఏర్పాట్లు జరిగే విషయం గూడ పరిశీలనలో వున్నది.

భారతీయ ఇటలీ సంయుక్త సంఘ సమావేశం 1968 మధ్యలో జరపాలని గూడ నిశ్చయించారు.

—:o:—

రష్యా సహాయం

వినియోగంలో జాప్యం

సోవియెట్ అధికారుల ఆందోళన

న్యూఢిల్లీ, మే 21: రష్యా అందజేసిన ఆర్థిక సహాయాన్ని వినియోగ పర్చడంలో ప్రభుత్వ యంత్రాంగంలోని రెడ్‌టేప్ పద్ధతివలన కలుగుతున్న జాప్యంపట్ల సోవియట్ అధికారులు ఆందోళన వెలిబుచ్చారు.

ఒప్పందాలుకుదిరిన అనంతరం సామగ్రికై లేఖలు పంపటంలో జరుగుతున్న జాప్యాన్ని సోవియట్ దౌత్య ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారట.

సామగ్రికై లేఖలు పంపిన అనంతరమైనా ఆ సామగ్రివచ్చే వేళకు దానిని సరిగా వినియోగించు కోవటానికి తగిన యంత్రాంగం రూపొందించక పోయినట్లుగూడ రష్యా అధికారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారు.

నార్మల్ ప్రణాళిక కాలంలో రష్యా ఏర్పాటు చేయనున్న అయిదు యాంత్రిక వ్యవసాయక్షేత్రాల ఏర్పాటులో జరుగుతున్న జాప్యం గురించిగూడ రష్యా అధికారులు ప్రత్యేకంగా పేర్కొన్నారట. ఈ క్షేత్రాలకు కావలసిన సామగ్రికై తక్షణం లేఖలు పంపకపోతే, భారత దేశానికి అవసరమైన పప్పుదినుసు యివి సమకూర్చడం కష్టమని ఒక సీనియర్ అధికారి పేర్కొన్నారు.

బొకారో పుక్కు కర్మాగారం ఏర్పాటులో జరుగుతున్న జాప్యం వల్లగూడ రష్యా అధికారులు ఆందోళన చెందుతున్నారు. వాళ్లపక్షాలకాంతానికి ఉత్పత్తి జరిగే విధంగా బొకారో ప్యాక్టరీ నిర్మాణం సాధ్యంకాక పోవచ్చునని గూడ భావిస్తున్నారు.

స్వెట్లానా తాజా లేఖ

అలహాబాద్, మే 21: అలహాబాద్‌లోని ఒక మిత్రునికి స్టాలిన్ కుమార్తె శ్రీమతి స్వెట్లానా ఒక లేక వ్రాస్తూ యిప్పుడప్పుడే తిరిగి రావాలని తాను భావించటం లేదని పేర్కొన్నారు.

శ్రీమతి స్వెట్లానాతో తాను జరిపిన సంభాషణలు, ఆమె వ్రాసిన లేఖ దృష్ట్యా పార్లమెంటులో ఆమె విషయమై అనవసరమైన చర్చ—ముఖ్యంగా డా: లోహియా ప్రారంభించిన చర్చ జరిగిందని పార్లమెంటు సభ్యుడు శ్రీ సంత్‌బక్షసింగ్ నేడు యు. ఎన్. ఐ. విలేకరితో చెప్పారు.

అలహాబాద్‌లోని శ్రీ నరేష్‌పీతోకు శ్రీమతి స్వెట్లానా వ్రాసిన లేఖను ఆయన చదివి వినిపించారు.

కడప జిల్లాలో వందలాది ఉపాధ్యాయుల తొలగింపు

ఆపుచేయించుటకు తోడ్పడవలసినదిగా ప్రజా ప్రతినిధులకు ప్రాథమికోపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

కడప, మే 20 : కడపజిల్లాలో వందలాది ఉపాధ్యాయుల తొలగింపును ఆపుచేయించుటకు తోడ్పడవలసినదిగా ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది.

సంఘాధ్యక్షుడు శ్రీ వి. విజయరామరాజు (ఎం. ఎల్. సి.), ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగముని తమ ప్రకటనలో యిలా వ్రాస్తున్నారు :

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బర్చులో పాటుపు చేయాలన్న కార్యక్రమాన్ని విద్యాశాఖకు కూడా వర్తింపచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన కొఠారి కమీషన్ సూచించిన సిఫారసులమేరకు విద్యాపద్ధతికు ఎక్కువ డబ్బును కేటాయించి, ఆంధ్రప్రదేశ్ విద్యారంగాన్ని తీర్చిదిద్దవలసిన ఈ దశలో మన ప్రభుత్వం కేటాయించిన డబ్బులోనే కోతకోయుటకు నిర్ణయించడం దురదృష్టకరం.

ఈ పొదుపు కార్యక్రమంద్వారా పనిచేస్తున్న 650 మంది ప్రాథమికోపాధ్యాయులు, 100 మంది హైస్కూలు టీచర్లు రిటెంచిమెంటుకు గురికాబోతున్నారని మీకు చాల బాధగా నివేదించుకుంటున్నాము. రిటెంచి చేయవలసిన సంఖ్యను సమితివారీగా, జిల్లా విద్యాశాఖాధికారిగారు యిక కొద్దిరోజులలో తెల్పగలరని రూఢిగా తెలుసున్నది.

దీని పర్యవసానంగా 1965 పానల్‌లోని సెకండరీగ్రేడు, హయ్యర్‌గ్రేడు టీచర్లు పూర్తిగాను, 1962 పానల్‌లో దాదాపు సగంమంది రిటెంచిమెంటుకు గురికాగలరు. అంటే 1958, 1959 సంవత్సరాలలో ట్రైనింగు పాస్తైనవారు కూడా పూస్టుకాగలరని స్పష్టపడుతున్నది.

ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా యిపుడు ప్రతి టీచరుకు 30 మంది విద్యార్థుల సరాసరి హాజరు వుండితీరాలని, ఆ ప్రాతిపదికపైననే ప్రతి స్కూలుకు ఉపాధ్యాయుల సంఖ్యను నిర్ణయించాలన్న ప్రభుత్వ ఉత్తర్వే ఈ రిటెంచిమెంటుకు కారణమైనది.

విద్యావిషయకంగా వెనుకబడిన మన జిల్లాలో 500 మందికిపైగా ఉపాధ్యాయులు నిరుద్యోగానికి గురికావడం చాల తీవ్రమైన విషయం. కాబ దయయుంచి మీరు ప్రభుత్వమునకు టెలిగ్రాములు విచ్చియు, ఉత్తరాలు వ్రాసియు రిటెంచిమెంటును ఆపుచేయించుటకు కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

తానమండలిలోని ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ వి. విజయరామరాజు ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన యిలా ప్రకటిస్తున్నారు :

"విద్యారంగములో దురాగ జరుగుచున్న వృథాను దానిని అరికట్టడం ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. కాని వేలాది ఉపాధ్యాయులను తగ్గించి పొదుపు చేయుదమన్న దురదృష్టకర నిర్ణయానికి ప్రభుత్వము రావడమును ఆంధ్రప్రదేశ్ పురోగతిని కాంక్షించే వారెవరూ హర్షించరు."

"అనేక పద్ధతులు చేపట్టుటద్వారా, దాదాపు 14 వేలమంది ఉపాధ్యాయులను, రాష్ట్ర వ్యాపితంగా ఉద్యోగం చేస్తున్నవారిని తొలగించుటకు ప్రభుత్వ ఉత్తర్వులు దోహదం కల్గిస్తున్నవి. ఒక్కొక్క టీచరుకు వుండవలసిన హాజరు సంఖ్యను పెంచడంద్వారా యిన్ని వేలమంది టీచర్లు నిరుద్యోగానికి బలికావలసిన పరిస్థితి యేర్పడింది.

తరగతిగదిలో వుండవలసిన విద్యార్థుల సంఖ్యను పెంచటం ప్రతివిద్యార్థిపైన కేంద్రీకరించి విద్యాబోధన చేయుటకుగల అవకాశాలు మరింత సన్నగిలిపోగలవు. ఇందువల్ల విద్యా స్థాయి యింకా పడిపోయే ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది."

మంత్రి ప్రకటనపై వ్యాఖ్య

ఉపాధ్యాయుల రిటెంచిమెంటుపై ప్రభుత్వ ఉత్తర్వులను విపులీకరిస్తూ, విద్యాశాఖామాత్యులు ఉపాధ్యాయులను తగ్గించబోవటంలేదని చేస్తున్న ప్రకటనలు వాస్తవ పరిస్థితికి ఏలా సంబంధం లేకుండా వున్నవో వివరిస్తూ ఆయన యింకా యిలా తెలియజేస్తున్నారు :

"ఇదివరకు చేసిన ప్రకటనలుగాక కృష్ణా జిల్లా టీచర్సుగిల్డు సదస్సును ప్రారంభిస్తూ తిరిగి మరియొక ప్రకటనను విద్యాశాఖామాత్యులు చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులను తొలగించనున్నట్లు ప్రచారం జరుగుచున్నదని, ఖర్చుల్లో పొదుపును పాటించడం వీరా యే ఒక్క టీచరును తొలగించడం జరుగదని స్పష్టం చేసినట్లు వార్తాపత్రికలద్వారా తెలుస్తున్నది.

ఉపాధ్యాయులను తగ్గించనున్నారన్న ప్రచారము వాస్తవం కాదని బాధ్యతగల మంత్రిగారి నుండి వినాలనే కుతూహలం వేలాది ఉపాధ్యాయుల్లో వుంది. అంతేగాక యే ఒక్క టీచరును తొలగించడం జరుగదు అన్న వాగ్దానం కొరకుసైతం ఆతురతగా ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. అయితే ఉపాధ్యాయులకు అంతుచిక్కకుండావున్న సమస్య ఒక్కటే. 1967 జూన్ 1వ తేదీనుండి ప్రతిజిల్లాలోను ఎందలాది టీచర్లను రిటెంచి చేయుటకు జిల్లా విద్యాధికారుల కార్యాలయాల్లో శరవేగంతో కార్యక్రమం జరిగిపోయింది. పలో వైపు మంత్రిగారి వాగ్దానాలు దినదినం పత్రికల్లో వస్తున్నవి. యేది సత్యం ? నందే పోలకు ఆస్కారం లేకుండా చేయడం విద్యాశాఖామాత్యుల కర్తవ్యమై వుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖవారు 1967 ఏప్రిల్ 29వ తేదీన 896 నంబరు జి. వో. ను జారీ చేశారు. ఈ ఉత్తర్వు ప్రకారం ప్రతి టీచరుకు 30 మంది విద్యార్థుల సరాసరి హాజరు వుండాలన్న క్రొత్త నియమాన్ని ప్రభుత్వం విధించింది. ఇది ఉపాధ్యాయులను తగ్గించుటకు ఏర్పడిన నియమం కాదని, ఉపాధ్యాయులు తమ పాటుపడి విద్యార్థుల సంఖ్యను పెంచి, తమ పోస్ట

గాజానుంచి సమితి సైన్యాల నిష్క్రమణ

సర్వ ప్రతినిధి సభకు ఉథాంట్ వివరణ

న్యూయార్క్, మే 20 :

ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్, సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు గమాల్ అబ్దుల్ నాసర్‌తో చర్చలు జరిపే నిమిత్తం రేపు సోమవారంనాడు ఇక్కడనుంచి కైరో వెడుతున్నారని అధికార ప్రకటన వెలువడింది.

ఈ సందర్భంలో శ్రీ థాంట్ మరే దేశపు రాజధానిని సందర్శించే కార్యక్రమం లేదు.

సమీప ప్రాచ్యంలో ఇటీవల ఉత్పన్నమైన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా, సమితి ప్రధాన కార్యదర్శి పరిస్థితి ఇంకా విషమించకుండా నివారించేందుకు, ఆ ప్రాంతంలో శాంతి పరిరక్షణకు తీవ్ర కృషి చేస్తున్నారని సమితి ప్రతినిధి ఒకరు, పై అధికార ప్రకటన వెలువడటానికి ముందు చెప్పారు.

పశ్చిమాసియాలో సమితి దళాలను ఈజిప్టు నుంచి ఉప సంహరించినా, ఆ ప్రాంతంలోనే అట్టి పెట్టాలని కెనడా తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్న దశలో ఉథాంట్ పర్యటన వార్త ప్రకటించబడింది.

కెనడా విదేశాంగ మంత్రి శ్రీ పాల్ మార్టిన్ నేడు అట్టావా నుంచి ఇక్కడకు వచ్చారు. ఈయన న్యూయార్క్ చేరినవెంటనే ఉథాంట్‌ను కలుసుకుని సంభాషించారు. అనంతరం శ్రీ మార్టిన్ సమితిలో అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్‌ను, ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఎల్‌కోనిని, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా ప్రతినిధులను కూడా కలుసుకుని సంభాషించారు.

ఉథాంట్ కైరో వెళ్లి రాబోయే నెలరోజుల్లో ఇజ్రాయెల్ సమీప భద్రతకు మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయడం గాని, సమితి సర్వ ప్రతినిధి సభ పశ్చిమాసియా సంక్షోభంపై చర్చించడం గాని అసాధ్యమని భద్రతా మండలిలోని దవుత్య వర్గాల వారన్నారు.

సమితి దళాలను ఉప సంహరించే ప్రతిపాదనను పరిశీలించడానికి పూర్వమే ఉథాంట్ కైరో వెళ్లాలన్న ప్రతిపాదన ప్రస్తావించబడింది. కాని సమితి దళాలను ఉప సంహరిస్తూ ఉథాంట్ ప్రకటించిన తర్వాతనే నాసర్ శ్రీ థాంట్‌ను కైరో రావలసిందిగా ఆహ్వానించడం, అందుకు సమితి ప్రధాన కార్యదర్శి అంగీకరించడం జరిగింది.

సమీప ప్రాచ్యంలో ప్రస్తుత పరిస్థితి తీవ్ర కలవరపాటుగాను, తీవ్ర ప్రమాదకరంగాను ఉన్నదని, 1956 లో సూయజ్ సంక్షోభం నాటికంటే ఇప్పటి పరిస్థితి ఎంతో ఉన్నదనీ, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ భద్రతా మండలిని నేడు హెచ్చరించారు.

భద్రతా మండలికి ఆయన నేడు అందజేసిన ప్రత్యేక నివేదికలో పై విధంగా హెచ్చరించారు. అరబ్ రాజ్యాలకు, ఇజ్రాయెల్‌కు మధ్య అరబ్ రాజ్యాల మధ్య గల సంబంధాలకు సంబంధించి సమీప ప్రాచ్యంలో వ్యవహారాలు తీవ్ర ఆందోళనకరంగా ఉన్నవని, ఉద్రిక్తత పెరుగడానికి అనేక కారణాలు కలవని ఆయన పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ సిరియా సరిహద్దులో పరిస్థితి క్రమంగా అధ్వాన్న మవుతున్నదని తాను గట్టిగా అభిప్రాయ పడుతున్నానన్నారు.

ఉభయ పక్షాల నుంచి ఆవేశపూరితమైన ప్రకటనలు వెలువడటం దురదృష్టకర విషయమనీ, అందునా ఇజ్రాయెల్ నుంచి వస్తున్నట్లు పేర్కొన బడుతున్న ప్రకటనలు ఉద్రిక్త స్థితిని మరింత రెచ్చగొట్టేవిగా ఉంటున్నవి అని ఉథాంట్ అన్నారు.

సమితి సేనలను ఉప సంహరించాలన్న కైరో తీసుకున్న నిర్ణయం అనుకోకుండా జరిగిందని ఆయన అన్నారు.

ఇజ్రాయెల్ - సిరియా ఉమ్మడి సైనిక గస్తీ దళాన్ని పునరుద్ధరించడానికి ఇజ్రాయెల్ అంగీకరిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని శ్రీ థాంట్ చెప్పారు.

'ఇజ్రాయెల్ దాడిచేస్తేనే యుద్ధారంభం'

కైరో సైన్యాధికారి హామీ

కైరో, మే 20 : ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున దాడి చేసిన పక్షంలోనే యుద్ధం ప్రారంభమవుతుందని ఇజ్రాయెల్ సరిహద్దులో ఉన్న ఐక్య అరబ్ రిపబ్లిక్ సైన్యాల లభ్యత జనరల్ అబ్దుల్ మొహెసెన్ కమాల్ మొర్తాగి చెప్పినట్లు 'అక్టోబర్ ఎన్ యు' అనే వారపత్రిక ప్రకటించింది.

యుద్ధానికి ముందు గాని, యుద్ధ సమయంలో గాని, ఇజ్రాయెల్ స్వీకరించే విదేశీ సహాయాన్ని గురించి ఐక్య అరబ్ రిపబ్లిక్ రక్షణ మంత్రిత్వశాఖ జాగ్రత్తగా పరిశీలిస్తూనే ఉంటుందనీ, దీన్ని ఆధారం చేసుకునే యుద్ధ వ్యవస్థాన్ని రూపొందించుకుంటుందనీ ఆయన చెప్పారట.

—o:o—

శ్రీ సుబ్బారెడ్డికి అస్వస్థత

మద్రాసు, మే 20 : ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ క్యాన్సర్(పుట్టకురుపు)ఇన్‌స్టిట్యూట్‌లో పరీక్ష నిమిత్తం చేరారు. నిన్న నాయన చేరిన దరిమిలా ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్‌లు యిప్పుడప్పుడేమీ చెప్పలేమనీ, పరీక్ష పూర్తి కావలదనీ అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి యీ 'ఆనుపత్రికల్' వారం వది రోజులుం గారు.

మాజీ సంస్థానాధిపతుల భరణాలు

రద్దుచేయడానికి వీలుపడదట

న్యూఢిల్లీ, మే 20: మాజీ సంస్థానాధిపతులకు చెల్లించే భరణాలను "పదవీభ్రష్టత"గా ప్రకటించడానికి వీలు లేదని కేంద్ర న్యాయశాఖ నిపుణులు వాదిస్తున్నారు.

"ప్రీవిపర్సు" (సంస్థానాధిపతులకు చెల్లించే భరణం) అనేది ఒక పదవి కాదనీ, కనుక ఆ మొత్తాన్ని పొందే వారిని "పదవిలో" వున్నట్లు గానే భావించరాదనీ, "లేని దానిని వున్నదనుకుని రద్దు చేయ లేరు" అని కూడా వీరు వాదిస్తున్నారు. ఇది న్యాయశాస్త్ర రీత్యా, నైతికరీత్యాను చెల్లదని అంటున్నారు.

ఇలా అయితే రిక్షా డ్రైవర్ అయిన ప్రభుత్వ ఉద్యోగి పొందే "పింఛను" కూడా పదవికి సంబంధించినదిగా ప్రకటించవచ్చునని ఉదహరించారు.

జరిగిపోయిన పొరపాటు ఎన్నికల అనంతరం సంస్థానాధిపతుల భరణాల సమస్య వివాదాస్పదంగా పరిణమించింది. చాలామంది సంస్థానాధిపతులు పార్టీ అభ్యర్థులుగాను లేదా ఇండిపెండెంట్లుగాను పోటీ చేశారు. ఈ సంస్థానాధిపతులు భరణాలకింద పొందే లక్ష రూపాయలు వారితో పోటీ చేసిన అభ్యర్థులను దెబ్బతీశాయి కనుక, ఈ భరణాల చెల్లింపు రద్దు కావాలని వారు కోరుతున్నారు. ఈ మధ్య జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో కూడా ఈ భరణాలు రద్దు చేయాలన్న సూచన వచ్చింది. భరణాలు మింగిన సంస్థానాధిపతులకు గల మిగిలిన ప్రత్యేక హక్కులను రద్దు చేయాలని సూచిస్తూ కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానం కూడా చేసింది. శ్రీ అతుల్యఘోష్ ఈ విషయంలో తీవ్రంగా వాదించారు.

సంస్థానాధిపతులకు గల ప్రత్యేక హక్కులలో వారి భవనాలవద్ద సాయుధ భటులు కాపలా, స్వంత పతాకాలు భవనాలమీద, కార్లమీద ఎగురవేయడం, కొన్ని రకాలపన్నులు, సుంకాలు మినహాయింపు, కోర్టులలో కొన్ని రకాల ప్రాసిక్యూషన్ కేసులకు అవకాశం లేకపోవడం వగైరాలు వున్నాయి. వానిని కేంద్రప్రభుత్వం ఉత్తరువు ద్వారా రద్దు చేయవచ్చునని న్యాయశాస్త్ర నిపుణులు సూచించారు. (యు. ఎన్. ఐ.)

2 ఎరువుల ఫ్యాక్టరీలకు ఇటలీ దన సహాయం

ఉభయ దేశాలమధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, మే 20 :

భారత్‌లో మరో రెండు ఎరువుల కర్మాగారాలకు, ఆర్థికసహాయం చేసేటందుకు ఇటలీ అంగీకరించింది.

ఈ విషయం నేడిక్కడ ముగిసిన భారత-ఇటాలియను సంయుక్త సంఘ సమావేశం తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటనలో పేర్కొనబడ్డది.

ఇప్పుడున్న వస్తువుల జాబితాలో, ఎరువులు, కృత్రిమ సిల్కు, యితర వస్త్రాల నూలు ముప్పుగు మరికొన్ని అంశాలను చేర్చేటందుకు కూడా నేడు ఒప్పందం జరిగింది.

నేడు చర్చలు ముగించిన ఇటాలియను ప్రతినిధివర్గంవారు 1966-67 సం॥లో భారత్ చెల్లించవల్సిన ఋణం మొత్తం 30 లక్షల డాలర్‌లకుగాను పెట్టుబడి పెట్టేటందుకు కూడా సూత్రప్రాయంగా అంగీకరించారు.

ఈ రెండు దేశాల మధ్య మరింత ఎక్కువగా వ్యాపారసంబంధాలు, ఎగుమతి దిగుమతులు పెంపొందించాలని యీ సమావేశంలో వక్కాణింపబడ్డది.

ఎరువుల నిమిత్తం 50 లక్షల డాలర్‌లు, 40లక్షలుడాలర్ లు సైలాన్, బెర్లిన్‌ముప్పుగు కృత్రిమవస్త్రాల "నూలు" నిమిత్తం భారత్‌కి అప్పుగా యివ్వడానికి సంసిద్ధత తెలిపింది.

ఇటాలియన్ పారిశ్రామికవేత్తల బృందం ఒకటి భారత్‌కు శీతాకాలంలో పర్యటనకు వస్తుందని యీ ఇటాలియన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఫ్రాన్సిటో యు. ఎస్. ఐ. విలేకరికి ఒక యింటర్‌వ్యూలో తెలిపారు.

—o:o—

'ఈ ఏడు కొత్త ఉక్కు ఫ్యాక్టరీ లేదు'

ఆంధ్ర ఉక్కు మంత్రి శ్రీ చెన్నారెడ్డి వివరణ

భిలాయి, మే 20 : 'ఈ ఏడాదికి ఉక్కు కర్మాగారం వెలకొల్పే యోజన ఎంతమాత్రం లేదని' కేంద్ర ఉక్కుశాఖామంత్రి డా. ఎమ్. చెన్నారెడ్డి నిన్న నిక్కడ వుపన్యాసం చేశారు.

ఇప్పుడున్నఉక్కుకర్మాగారాలవిస్తరణమీదనే ప్రభుత్వం తన దృష్టినంతా లగ్నం చేసిందనీ, ఆయన అన్నారు.

పోతే నాలుగవ ప్రణాళికలో ఒక ఉక్కు కర్మాగారం ప్రతిపాదన వుంటుందా ? లేదా ? అన్న విషయాన్ని, దేశంయొక్క క్లిష్టమైన ఆర్థిక పరిస్థితులదృష్ట్యా యివ్వడే చెప్పడం సాధ్యంకాదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

1967 68 సం॥పు ఉక్కు ఎగుమతి లక్ష ౧౦ 50 కోట్ల టన్నులని మంత్రి వివరించారు.

గాజాసంగంలో నిశ్శబ్దం

"నిరం" అనే గాజాకు దక్షిణంవైపునున్న ఇజ్రాయిలీ సరిహద్దు రంగం, మే 20 : గాజా రంగం దక్షిణపార్శ్వం సరిహద్దు అంచు ఉద్రిక్తుల ప్రాంతంలో నేడు అంతా ప్రశాంతంగానే కనబడుతున్నదట.

సమితి శాంతిపరిరక్షణ సేనలు నిన్నటిదాకా వున్నాయి. నేడ లేవు. ఉపసంహరింపబడ్డాయి. మిగిలినదల్లా అరి ఒకప్పుడువున్నవి అన్నందుకు గుర్తుగామిగిలిన యింటుకు పేర్లుడు, సమితి శాంతిదళం భాగాన్ అనే తెల్లని యింటుకల పేర్లుడు "అక్షరాలు" మాత్రంనిలివున్నాయి. 'నిరం' లోని నివాసాలకి జనీగా వుంది.

చక్కెర పరిశ్రమకు తాత్కాలిక సహాయం

న్యూఢిల్లీ, మే 20 : చక్కెర పరిశ్రమకు తాత్కాలిక సహాయం మంజూరు చేయాలని రెండవ వేజుబోర్డు చేసిన సిఫారసును భారత ప్రభుత్వం ఆమోదించింది.

వేజుబోర్డు సిఫారసు ప్రకారం, మొదటి వేజుబోర్డు ఏడేళ్ల వరకును, లేదా అంతకు లోపుగాను నిర్ణయించిన వేతన స్కేళ్లు, ఇంక్రిమెంట్లు పొందుతున్న ఉద్యోగులు, గ్రేడ్‌లో పై స్థాయికి చేరినవారు, లేదా చేరబోతున్నవారు, సాంఘికభద్రత ఇంక్రిమెంట్లు తీసుకోవడం కొనసాగించవచ్చును. వేతన గ్రేడ్‌లో పేర్కొన్న మాదిరిగానే ఆ ఇంక్రిమెంట్లు రేట్లు కూడ ఉంటాయి.

బీహారులో భయంకర క్షామం: వేలాది దుర్మరణ

ఆకలిచావుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నదని రాష్ట్రమంత్రి వెల్లడి

మద్రాసు, మే 20 :

బీహారులో ఆహారలోపంవల్ల వేలకొలదీ ప్రజలు మరణిస్తున్నారని ఆ రాష్ట్ర సచివులు, ప్రణాళిక, కార్మికశాఖామంత్రి శ్రీ బనవక్సింగ్ నేడిక్కడ చెప్పారు

శ్రీ సింగ్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, ప్రజలకు లభిస్తున్న ఆహార ధాన్యాల రేషన్ వారు బ్రతికి వుండ డానికి చాలినంతగా లేదని, కాలం గడిచేకొలదీ మృతుల సంఖ్య పెరుగుతుందని ఈ యేడాదిలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నందున రాష్ట్రంలోని మొత్తం అయిదుకోట్ల జనాభాలో నాలుగు కోట్లమంది ఆకలిబాధతో అలమటిస్తున్నారని ఆయన వివరించారు.

గత యేడాది అక్టోబరులో వర్షాలు లేదనుటి నుంచి దుర్భిక్ష పరిస్థితి కొనసాగుతున్నదని, రాష్ట్రంలో మూడవవంతు భాగంలో క్షామం దుర్భరంగా వున్నందున వేలాది ప్రజలు ఆకలి చావులకు గురియవుతున్నారని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

బీహారులోని మొత్తం 78 వేల గ్రామాలలోను 22 వేల గ్రామాలలో త్రాగడానికి గుక్కెడు నీళ్లైనా లభించడం లేదనీ, అందుబాటులోవున్న ఆహార రేషన్‌ను కూడా కొనుక్కునే తాహతుకూడా ప్రజలు కోల్పోయారని ఆయన తెలిపారు.

క్షామాన్ని ఎదుర్కొనడానికి తగినంతగా కేంద్రం నుంచి సహాయం లభిస్తున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా 'లేదు' అని రాష్ట్ర మంత్రి సమాధానమిచ్చారు.

ఏప్రిల్ నెలలో 2.25 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పంపగలనని కేంద్ర ప్రభుత్వం వాగ్దానమిచ్చిందనీ, కాని ఇంత వరకు 80 వేల టన్నులు మాత్రమే సరఫరా అయినవనీ, మిగతా ధాన్యాలు ఎప్పుడు పంపేదీ అనిశ్చితంగా తెలియ జేయలేదని ఆయన చెప్పారు.

పంటలు 25 నుంచి 50 శాతం వరకు దెబ్బ తిన్న ప్రాంతాలలో దినవారీ నాలుగు అవున్సుల రేషన్, పంటలు పూర్తిగా విఫలమైన ప్రాంతాలలో ఎనిమిది అవున్సుల రేషన్ ఇవ్వబడుతున్నదనీ, ప్రజలకు తగినంత కొనుగోలు శక్తి కలిగేందుకుగాను ఆనకట్టల నిర్మాణానికీ, బావుల త్రవ్వడానికీ, రోడ్ల నిర్మాణానికీ ప్రభుత్వం పథకాలు మంజూరు చేసిందని చెప్పారు.

ముగురు రాష్ట్ర మంత్రుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, మే 20 : బీహారుకు కేంద్ర ప్రభుత్వం ఆహార ధాన్యాలు సరఫరా చేయడంలో అనిశ్చిత పరిస్థితి, సరఫరాలో లోపాలు, తగినంత సప్లై కాక పోవడం— ఈ కారణాల వల్ల రానున్న మాసాలలో రాష్ట్రంలో మరింత దారుణమైన పరిణామాలు రాగలవని బీహారుకు చెందినముగ్గురు మంత్రులు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో సంయుక్త ప్రకటన చేశారు.

రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్ సిన్హా, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్, సహకార మరియు మంత్రి శ్రీ తేజనారాయణ్‌రాలు పై విధంగా ప్రకటించారు.

కేంద్రం సరఫరాలో లోపాలు ఉన్నందున రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నదని వారు తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో దుర్భిక్ష పరిస్థితి

కలకత్తా, మే 20 : ఉరులియా జిల్లాలోని 12 లక్షల మంది ప్రజలు దాదాపు క్షామ పరిస్థితిలో ఉన్నారని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియ వచ్చింది. జిల్లాలో 70 శాతం పంటలు పూర్తిగా దెబ్బతిన్నది.

హాజరీ కమిటీ నివేదిక

రాజ్యసభలో ఈ నెల 24-25 న చర్చ

న్యూఢిల్లీ, మే 19: రాజ్యసభ సమావేశాలు ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. పార్లమెంటు కు సంబంధించిన హాజరీమిటీ నివేదికపై ప్రభుత్వ తీర్మానం ప్రతిపాదికగా మే 24, 25 తేదీలలో చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ పద్మనాభ్ లవాండే చర్చను ప్రారంభిస్తూ ఈ నివేదికపై ప్రభుత్వ వైఖరి ని వివరించనున్నారు. వివిధ పార్టీలకు సంబంధించిన 15 మంది సభ్యులు ఈ నివేదికను పరిశీలించవలసిందిగా కోరుతూ ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టనున్నారు. అయితే ప్రభుత్వపు తీర్మానం ప్రతిపాదించాలని ఇప్పటికే నిర్ణయించబడింది.

జోకోషి తీర్పులో సమాచారాలలో పత్రికలకి అందజేసినట్లు హామీ యిచ్చినట్లే నివేదికలో 1957—58 మధ్య పార్లమెంటు శైలిపైన్నులు పాటించడంలో విఫలాలు ఆధిక్యతను పూర్తిగా వివరించడం జరిగింది.

గత సమావేశ ప్రణాళికల కాలంలోను ఆర్థిక కమిటీల కేంద్రీకరణ కేవలం శైలిపైన్నుల మంజూరు చేసే పద్ధతులను మాత్రమే మీద ప్రభావించి ప్రభుత్వం లేదని పార్లమెంటు శాఖ భావిస్తున్నట్లు యు. ఎస్. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

ప్రభుత్వ పరిపతి పద్ధతులు పని చేస్తున్న తీరు, పెట్టుబడుల విషయంలో రిజర్వు బ్యాంకీలాగ కమర్షియల్ బ్యాంకులకు ఇచ్చే సూచనలు వగైరాలు కూడా ఈ అవాంతరాలు పరిణామాలకు కారణం కావచ్చని వారు భావిస్తున్నారు.

హామీకమిటీ నివేదిక, దానికి సంబంధించిన పరిణామాలపై ఈ శాలలో మరుగా చర్చ ఏమాత్రం జరిగాయి. శైలిపైన్నుల పద్ధతిని సవరించడానికి ముందు ప్రభుత్వ పనులపై తన కంట్రోలు అవసరమన్న అభిప్రాయానికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, కంపెనీల చట్టం శాఖవారు వచ్చినట్లు తెలుస్తున్నది.

విస్తృతమైన మొత్తం అమ్మకాలు కల పారిశ్రామిక సంస్థలకు కొత్త కంపెనీల ప్రారంభానికి అవకాశమివ్వరాదని ప్రభుత్వ విధానం జరిగితే సమీప పారిశ్రామిక శాఖవారు ఒక పద్ధతిని వ్యవహరించడానికి వీలవుతుంది కూడా వీరు భావిస్తున్నారు. అయితే పెంకొనుపున్న కొన్ని కంపెనీలు మాత్రమే కొత్తగా కొన్ని పరిశ్రమలు పెంకొల్పాలనే అభిప్రాయాన్ని కూడా ఈ మధ్యనే సర్దుకుపోవాలని అంటున్నారు.

—o:o—

గుంటూరులో శ్రీ జగ్గయ్యకు సన్మానం ఏర్పాట్లు

గుంటూరు, మే 20 : ప్రముఖ సినీ నటుడు, లోక్‌సభ సభ్యుడు శ్రీ కె. జగ్గయ్యకు ఇక్కడ ఘనంగా సన్మానం జరపడానికి ఒక సంఘం ఏర్పడింది. వారు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు జూన్ మొదటివారంలో సన్మానం జరపాలని సంకల్పించారు.

అస్సామ్ రాష్ట్రానికి ఫెడరల్ పథకం

కేంద్రం హామీ ఇవ్వలేదని చవాన్ ప్రకటన: వివిధ పక్షాలతో చర్చలు

గౌహతి, మే 20 :

ఫెడరల్ పద్ధతిలో అస్సామ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించగలరని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ హామీ యిచ్చివుండలేదని సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రతినిధులతో హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ చెప్పినట్లు ఎన్. ఎన్. పి. ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

అస్సామ్‌లోని కొండప్రాంతాల సమస్యలు పరిష్కారం కావాలని కేంద్రప్రభుత్వం కోరుతున్నదని, కాని ఇంత ఎట్టి హామీనీ యిచ్చినట్లు తాలేదని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

ఎన్. ఎన్. పి. ప్రతినిధులకు, శ్రీ చవాన్‌కు మధ్య జరిగిన చర్చలను గురించి రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ అజేయ్‌కుమార్ విలేకరులవారికి వివరిస్తూ, వైనారిటీల సమస్యలుగానున్న అన్ని కొండప్రాంతాల సమస్యలనూ సమగ్ర నిధానం రూపొందించడానికి జాతీయసమైక్యత — ఏర్పాటు చేయాలని శ్రీ చవాన్ సూచించినట్లు చెప్పారు.

కొండప్రాంతాల సమస్యను విడివిడిగా పరిష్కరించడం సాధ్యపడదని ఎన్. ఎన్. పి. కొట్టివేస్తున్నదన్నారు.

శ్రీ చవాన్ నేటి ఉదయం ఇక్కడకు రాగానే, అస్సామ్‌లో కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలను ఫెడరల్ పద్ధతిలో పునర్వ్యవస్థీకరించాలన్న ప్రతిపాదనపై రాష్ట్ర మంత్రివర్గ అభిప్రాయం తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా, ఆయన మంత్రివర్గ సహచరులు ఈ ప్రతిపాదనపై వివిధవర్గాలవారి అభిప్రాయాలను కేంద్ర మంత్రికి వివరించారు.

అస్సామ్ పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనపై రాష్ట్ర మంత్రివర్గం, ప్రజలు, రాజకీయ పక్షాల అభిప్రాయాన్ని తెలుసుకుని కేంద్ర మంత్రివర్గానికి నివేదించేందుకు తాను ఇక్కడకు వచ్చానని శ్రీ చవాన్ చెప్పారు.

ఫెడరల్ వ్యవస్థ ప్రతిపాదనను పరిశీలించేందుకు ముందు రాజకీయ పక్షాలతోనం ప్రతిపాదించాలని మిత్రవాద కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు శ్రీ చవాన్‌ను కోరారు. ఫెడరల్ వ్యవస్థ ప్రతిపాదనను పి. ఎస్. పి. వ్యతిరేకిస్తూ, కేంద్ర మంత్రికి మెమొరాండం అందజేసింది.

ఫెడరల్ పథకాన్ని వ్యతిరేకిస్తూ, రెండు మీలుంది యూనిటర్నిటి విద్యార్థులు శ్రీ చవాన్‌ముందు ప్రదర్శన జరిపారు. ఈ పథకాన్ని అమలు జరిపితే, అస్సామ్ రాజకీయంగా ముక్కచెక్కలు కాగలదని విద్యార్థులు హెచ్చరించారు. ఫెడరల్ కాంగ్రెసు కమిటీ కూడా ఈ పథకాన్ని వ్యతిరేకించింది.

మేఘాలయ్ కమిషన్ సిఫారసుల ప్రతినిధులకై కొండప్రాంతాల సమస్యలను పరిష్కరించాలన్నదు, ప్రత్యేకకొండప్రాంతాలరాష్ట్రాన్ని ఏర్పాటు చేయరాదని పి. ఎస్. పి. విజ్ఞప్తి చేసింది.

వికేంద్రీకరణ పథకం ప్రభావం

కేంద్ర సచివాలయంలో ప్రమోషన్లు లభించని నీతి

న్యూఢిల్లీ, మే 20—కేంద్ర సచివాలయం కన్నీనులో ప్రవేశపెట్టబడిన వికేంద్రీకరణ పథకంవల్ల సలహాదారు అండర్ డివిజనల్ గుమాస్తాలకు, అసిస్టెంట్లకు మామూలుగా రావలసిన ప్రమోషన్లు నిరాకరించబడ్డాయి.

ఒక మంత్రిత్వ శాఖకు చెందిన గ్రేడులోని వారు, క్రమబద్ధమైన స్కేలు గ్రేడులేని ఇతర మంత్రిత్వ శాఖలకు, అదీ ఇతర శాఖలకు బదిలీ అయిన సందర్భాలలో ఈ విధంగా సమస్యపొడసూపి వస్తోంది.

కొన్ని మంత్రిత్వ శాఖలలోని ఇతరులు వ్యక్తుల ప్రమోషన్లను సంబంధించి చేయాలంగి శాఖ వివరణ ఇచ్చింది. క్రమబద్ధమైన సంతతి శ్రేణులు గల ఏ మంత్రిత్వ శాఖ, ఇతర శ్రేణులకు చెందిన సిబ్బందికి ప్రమోషన్లు ఇవ్వలేదని ఈ వివరణ చెబుతోంది. (యు. ఎన్. ఐ.)

'విడివిడిగా మాట్లాడి అమితంగా పనిచేయాలి': ఢిల్లీలో ఘన పౌర సన్మానానికి రాష్ట్రపతి జవాబు

న్యూఢిల్లీ, మే 20: మితంగా మాట్లాడి అమితంగా పనిచేయాలి అని రాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ నేడు ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్‌ను నేడు ఢిల్లీ ఘనంగా సన్మానించింది. పౌర సన్మానసభకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీసహా పలువురు ప్రత్యేక అతిథులు, ప్రముఖులు హాజరైనారు.

నగర మేయర్ శ్రీ హన్సరాజుగుప్తా సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ, డా. జాకీర్ హుసేన్ రాష్ట్రపతిగా ఎన్నిక కావడం దేశంలో ప్రజాస్వామ్యం ఎంతోపటిష్టంగా, ఆరోగ్యప్రదంగా వున్నదనడానికి నిదర్శనమని వర్ణించారు.

రాష్ట్రపతి తనకు జరిగిన ఘనసన్మానానికి జవాబు చెప్పుతూ, ఢిల్లీ పురవాసులు నగరానికి గల అనేకానేక సమస్యలను వాస్తవికదృక్పథంతో నిభాయించాలని హెచ్చరిక చేశారు.

ఢిల్లీనగరవాసులు దేశంలోని యితర నగర వాసులకు ధార్మిక దర్శకత్వంవహించే తీరులో మెలగాలి అని డా. జాకీర్ హుసేన్ అన్నారు.

పౌరసన్మానసభలో శ్రీమతి ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి, పంజాబీకవి లాలసీలు తమ గానం, కావ్య పారాయణాలను వినిపించారు.

"మితంగా మాట్లాడాలి. అమితంగా పని చేయాలి" అని రాష్ట్రపతి ఉద్బోధించారు.

ఢిల్లీ కార్పొరేషన్‌కు ఆయన రెండు సూచనలు చేశారు. నగరాన్ని అందంగా, శుభ్రంగా వుంచండి., పిల్లల విద్యపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపండి.

—o:o—

న్యూఢిల్లీ, మే 20 : కాలం పైనిక సంస్థలలోని క్రింది శ్రేణి ఉద్యోగుల వేతన స్కేళ్లను సవరించే ప్రతిపాదన గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు సరిగా కావని రక్షణ మంత్రిత్వ శాఖ నేడిక్కడ ప్రకటించింది.

ఇటువంటి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని పై ప్రకటనలో పేర్కొన్నారు.

మద్రాసులోని బెంగాలీలకు హెచ్చరిక

ఆకాశరామన్న ఉత్తరాలు

మద్రాసు, మే 20: కలకత్తాలో దక్షిణాది వారికి వ్యతిరేకంగా పొగుస్తున్న చర్యలను కట్టిపెట్టకపోతే తాము కూడా ప్రతీకార చర్యలకు పాల్పడవలసిన వస్తుందని హెచ్చరిస్తూ మద్రాసులోని బెంగాలీసంఘం వారికి ఆకాశరామన్న ఉత్తరాలు వస్తున్నాయి.

ఈ ఉత్తరాలలో ఒక దావీదీగల మద్రాసు పోస్టుముద్ర, "ఒక దక్షిణ భారతీయుడు" అనే సంతకం ఉంది. ఆ ఉత్తరంలో ఇలా ఉంది:

"బెంగాలీ సోదరులారా! దక్షిణ భారతంలో కూడ యువకులున్నారని, అవసరమైతే ఎంతకైనా తెగపడగలరని కలకత్తాలోని మా సోదరులకు తెలియజేయండి. మీరు మా పట్ల ఉంటున్నారని కూడా గ్రహించండి"

ఇలాగే సంతకం, పోస్టుముద్ర కల ఉత్తరాలు ఇప్పటికే మూడు వచ్చాయి.

దక్షిణాదివారు మూడు నెలల్లో వెళ్ళిపోవాలనివాచరిస్తూ త్రిందటివారం కలకత్తాలో ఒక ఆకాశరామన్న కరపత్రం ప్రచురింపబడిన సంగతి తెలిసినదే. ఈ కరపత్రం సంగతి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి దృష్టికి లేఖ పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

—o:o—

దక్షిణ మండలి సలహాదారు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20 : దక్షిణ మండలి సలహాదారుగా శ్రీ వి. కె. రావును ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నియమించారు.

రోజు రోజుకు ఎక్కువగా సోడా వాటర్ ఫ్యాక్టరీలు వాడుతున్నవి...



అజిత్ సోడా బుడ్లు

గట్టిగాజుతో ప్రత్యేకంగా తయారుచేయబడినవి

అజిత్ గ్లాస్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-60.

అమూల్యమైన మంచి సీటు



హెక్టార్

విశిష్టమైన రకము...
సరసమైన ధర

హెక్టార్‌కు విశిష్టమైన సీటుకు ఉండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయి. అయినా సరసమైన ధరే నిర్ణయించబడింది. అతి మన్నికమైన చర్మంతో తయారుచేయబడి దిట్టంగా మెత్తగా ఉంటుంది. చూడండి సైకిల్ తొక్కటంలో అత్యధిక సౌఖ్యాన్నిచ్చేటట్టుగా సీటు డిజైను కావింపబడినది.

మీరు సైకిల్ కొంటే హెక్టార్ వాడండి. మీ సీటును మార్చినప్పుడు హెక్టార్ వాడండి.

హెక్ట

ఇస్లామిక్ మార్కెట్ స్థాపన: పాకిస్తాన్ సన్నాహాలు

ప్రపంచమార్కెట్‌లో భారతీయవస్తువులకు గిరాకీ తగ్గించాలని కరాచీ కుయత్నం

న్యూఢిల్లీ, మే 20: ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించేందుకు పాకిస్తాన్ అన్ని విధాలా కృషి చేస్తున్నది. యూరప్, ఆసియా, దక్షిణ అమెరికా ప్రాంతాలలో తన వాణిజ్యాన్ని విస్తరించుకునేందుకుగాను 30 అధికార, అనధికార ప్రతినిధి వర్గాలను ఆ ప్రాంతాలకు పంపింది. గత 18 మాసాలలో అరబ్ దేశాలకు మరి 25 వాణిజ్య ప్రతినిధి వర్గాలను పంపింది.

ఈ ప్రతినిధి వర్గాల ప్రధాన లక్ష్యం పాకిస్తాన్ వస్తువులకు నూతన మార్కెట్‌లను అన్వేషించడమే కాక, అరబ్ మార్కెట్లనుంచి ముఖ్యంగా ఇస్లాం మతం పేరుతో భారతదేశపు దెబ్బతీయడం చేయడం. ఈ ఉద్దేశంతోనే ఇటీవల కరాచీలో పాకిస్తాన్ ప్రతిపాదనపై జరిగిన మాత్‌పర్—ఇ—ఇస్లామిక్ మహాసభ, ఇస్లామిక్ మార్కెట్ అవకాశాలను గురించి విపులంగా చర్చించింది. ఈసమావేశ సందర్భంగా పాకిస్తాన్ వాణిజ్యాధికారులు ఒక కరపత్రం ప్రచురిస్తూ, ప్రపంచంలోని ముడి సరుకులో 70 శాతం ముస్లిం దేశాలలో ఉత్పత్తి అవుతున్నదని, కాని అభివృద్ధి చెందిన ముస్లిమేతర దేశాలు దీనిని బాగా వినియోగించుకుంటున్నవని పేర్కొన్నది.

యూరోపియన్ సమిష్టి వినణి ప్రతిపదికపై ముస్లిం దేశాలు స్వంతంగా మార్కెట్‌ను స్థాపించుకోవాలని ఈ కరపత్రం సూచించింది. ఈ నభలో ఈ ప్రతిపాదనపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోనకపోగా, అటువంటి ఇస్లామిక్ మార్కెట్ ఏర్పాటుకు గల అవకాశాలను గురించి పరిశీలించవలసిందిగా సభ్య దేశాలను కోరడం జరిగింది.

అరబ్ దేశాలకు పంపబడిన పాకిస్తాన్ వాణిజ్య ప్రతినిధి వర్గాలు మొత్త దురభిమానం గల టునీసియా, మొరాక్కో, సౌదీ అరేబియా, అల్జీరియా వంటి ఇస్లామిక్ దేశాల నుంచి భారతీయ వస్తువులను తొలగించడంలో కొంత వరకు విజయం సాధించినవి. అయితే ఈ దేశాలలో పాకిస్తాన్ వాణిజ్యం ఏమంత చెప్పుకోన దగినదికాదు.

యూరోపియన్ మార్కెట్‌లో కూడా పాకిస్తాన్ తన ముడి సరుకులను భారత్ కంటే చౌకగా విక్రయించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నది. తూర్పు యూరోపియన్ కూటంలో పాకిస్తాన్ ఈ విషయమై తీవ్రంగా కృషి చేస్తున్నది కాని, కమ్యూనిస్టు దేశాలు పాకిస్తాన్‌కు అంతగా ప్రోత్సాహం ఇవ్వనట్టు కనబడుతున్నది. దీనికి కారణం పాకిస్తాన్ వలస తత్వ దేశం, సామ్రాజ్య వాదులవల్ల ఏర్పడినది అని ఈ కమ్యూనిస్టు దేశాలు భావిస్తున్నవి. తత్ఫలితంగా పాకిస్తాను పెంకులు ఆశించిన మేరకు పాక్ వాణిజ్య ప్రతినిధి వర్గాలు సాధించలేక పోయినవి. మొదట పాకిస్తాన్ ప్రభుత్వం అధికార వాణిజ్య ప్రతినిధి వర్గాలను మాత్రమే పంపింది కాని, తర్వాత తన వ్యూహాన్నిమార్చుకుని విదేశాలకు ప్రయివేటు బృందాలను పంపడం ప్రారంభించింది. ప్రస్తుతం ఇటువంటి బృందాలు రెండు పోలెండ్, రుమేనియా, చెకోస్లావేకియా, హంగరీలలో పర్యటిస్తున్నవి.

భారతదేశం వ్యతిరేకంగా పాకిస్తాన్ అధ్యక్షుడు ప్రారంభించిన ఈ ప్రచారం ప్రధాన లక్ష్యమేమిటి? భారత్‌లో మళ్లీ సంఘర్షణ సంభవించినట్లయితే గిరిజన ప్రజల మద్దతు సంపాదించుకునేందుకు కృషి చేయడం, రెండు జాతుల ఆర్థిక వ్యవస్థ ప్రగతిని నిరోధించడం.

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం భారత ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడం, వాణిజ్య విస్తరణకు భారత ప్రభుత్వం పెక్కు నిర్ణయాలు తీసుకున్నది. అయితే చైనా, పాకిస్తాన్‌లతో సంభవించిన యుద్ధం భారత్ ఆర్థిక వ్యవస్థకు నష్టం ఇకూర్చింది. ఈ నష్టం నుంచి భారత్ చేంతా కోలుకోవాలని ఉండగా, చైనా, పాకిస్తాన్ దాడులు భారత్ ఆర్థిక ప్రగతిని నిరోధించే యత్నాలు ఇంకా కొనసాగిస్తున్నారు.

విజయవాడ

ఐ. ఎన్. టి. యు. సి.

విజయవాడ, మే 20: జాతీయ కాంగ్రెసుకు, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనిన భావ సంబంధమున అందువల్ల కార్మికులందరు ఐ. ఎన్. టి. యు. సి.) చేరవలెనని యిక్కడ జరిగిన భారత జాతీయ కాంగ్రెసు సమావేశపు కార్యకర్తల సభలో పలువురు నొక్కి చెప్పారు.

విజయవాడ సిటీ ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ లాలీన్ సయ్యద్ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని ప్రసంగించారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు (ఫిట్లా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యీ వాన్ కోర్టు సభలో అధ్యక్షత వహించిన అధ్యక్షులు శ్రీ వి. ఎల్. రాజు స్వాగతం పలికారు.

డా. టి. వి. ఎస్. రామతీర్థరావు జాతీయ సమైక్యత ఎనుక చేశారు. శ్రీ దేవిని రామస్వామి ప్రసంగించారు. ఆయన పిలుపు పెట్టారు.

"విజయవాడ" పత్రిక సంపాదకులు శ్రీ మల్లాది సత్యలింగం నాయుడు, భారత జాతీయ కాంగ్రెసుకు, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు గల సంబంధ మనుగడ్యాలను వివరించారు.

మహార్కాపురం ఉపాధ్యాయుల ఆందోళన

మార్కాపురం, మే 18: ఉపాధ్యాయులకి 30 మంది విద్యార్థులు ఉండవలెనని, అట్లా లేని యెడల రిజిస్టరు చేయవలెననే ఉత్తరువులు యీ తాలూకాలోని ఉపాధ్యాయులను తీవ్రంగా ఆందోళన పరచింది. గత వారం రోజులుగ ఉపాధ్యాయులు తరుగుగ నమోదవుతూ తమ ఆందోళన వ్యక్తం చేస్తూ, సక్రమ బోధన బాలురకు లభించ వలెనన్న 15 నుండి 20 మందికన్న విద్యార్థులకు ఎక్కువ ఉండరాదని, ప్రభుత్వము పున: పరిశీలించి, యీ కరవు కాటకపు రోజులలో పేద ఉపాధ్యాయుల జీవనోపాధికి ఆటంకం కలిగించవదని ముఖ్యమంత్రికి, విద్యాశాఖామాత్యులకు, విద్యాధికార్లకు విజ్ఞప్తులు పంపారు. స్థానిక శాసన సభ్యులు, సాంఘిక సేవా సంఘాల కార్యకర్తలు ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగ లభించుటకు, బాలురకు తగు అవకాశము కల్పించుటకు విద్యార్థుల సంఖ్య పెంచించరాదని తంతిద్వారా విజ్ఞప్తులు చేశారు. (స్వ. వి)

సిద్ధారెడ్డి పర్యటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20: రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి శ్రీ నీలం సిద్ధారెడ్డి కృష్ణా, నెల్లూరు, గోదావరి జిల్లాలలో పర్యటించేందుకై మే 21వ తేదీన బయలుదేరుతారు.

ఆదివారం రాత్రి ఆయన మార్యాపేట బయలుదేరివెళ్ళి కంచికచర్ల, మెనుగంచిప్రోలు జొన్నలగడ్డ, కందూరులలో పర్యటించి రాత్రికి విజయవాడ చేరుతారు. ఆ మరునాడు ఆయన గన్నవరం నియోజకవర్గంలో పర్యటించి, మే 24వ తేదీన గుడివాడ, కైకలూరు తదితర ప్రదేశాలు సందర్శిస్తారు.

యాత్రా కేంద్రంగా కొండపల్లి అభివృద్ధి

డా॥ కె. ఎల్. రావు సూచన

కొండపల్లి, మే 18: నేటి ఉదయం గం. 6-30 లకు కేంద్ర జల విద్యుత్ శాఖామాత్యులు డా. కె.ఎల్. రావు కొండపల్లి వచ్చిన స్థానిక చారిత్రాత్మక మయిన వీరభద్ర స్వామి ఆలయమును సందర్శించారు. దేవాలయము పట్ల వలువురు పుర ప్రముఖులు మంత్రిగారికి పూల మాలలు సమర్పించి స్వాగతము చెప్పారు.

దేవాలయము ప్రక్కనగల కొండలలో 'క్వారింగ్' జరుగుచున్నందున అది దేవాలయపులోభివృద్ధికి ఆటంకముగా యున్నదని వెంటనే ఆ పనిని నిలుపుదల చేయుంచ వలయునని దేవాలయ అభివృద్ధి కమిటి వారు మంత్రి గారికి వినతి పత్రము సమర్పించారు. విజయవాడ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వల్లపోతు బ్రహ్మయ్యగారు కొండపల్లిని యాత్రా కేంద్రముగా అభివృద్ధి చేయించాలని ప్రయాణికుల రద్దీ తగ్గించటానికి ఆర్. టి. సి. వారిచే విజయవాడ— కొండపల్లి షెటిల్ సర్వీసు ఏర్పాటు చేయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అర్చక సంఘ కార్యదర్శి కూడా ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

డాక్టరు కె. ఎల్. రావుగారు మాట్లాడుతూ "కొద్దిరోజులలోనే దేవాలయానికి తగిన ఆర్థిక సహాయాన్ని కల్పిస్తానని, యాత్రా కేంద్రంగా కొండపల్లి అభివృద్ధి జరుగగలదని" చెప్పిరి. యీ సమావేశానికి పలువురు పురప్రముఖులు విచ్చేశారు. (స్వ.వి)

స్టేట్ బ్యాంకు ఏజంటు

విజయవాడ, మే 18: విజయవాడలోని స్టేటు బ్యాంకు ఏజంటు శ్రీ ఎ. బి. మోహనరావు బదిలీ అవుతున్న సందర్భంలో వారికి వీడ్కోలు, వారి స్థానే వియమితులైన శ్రీ ఎన్. సాంబన్‌రాజుకు స్వాగతం యివ్వబూనికి యీ రోజు రాత్రి యిక్కడ మాదరన్ కేఫ్ మేడ మీద ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల సంఘం వారు సమావేశం ఏర్పాటు చేశారు. సంఘ అధ్యక్షులు శ్రీ బి. ఎన్. అప్పారావు స్వాగతం పలికారు. వారిరువురు తమ కృతజ్ఞత ప్రకటించిన మీదట, కార్యదర్శి వై. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

వారిరువురి గౌరవార్థం భోజన విందు కూడా ఏర్పాటు చేయబడింది.

నంద్యాల, మే 20: నంద్యాల హాకీ అసోసియేషన్ టీంకు, తుడి మిల్లు గ్రామంహాకీ టీంకు మధ్య హాకీ మ్యాచ్ జరుగగా నంద్యాల హాకీ అసోసియేషన్ టీంవారు, తుడిమిల్లు గ్రామం టీంపై రెండు గోలులు చేయడం జరిగింది.

రాష్ట్రంలో

విద్యుత్ పథకాల అమలుకు డబ్బుకొరత

బోర్డు అధ్యక్షుని వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ మే 20:

నాల్గవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో అనులు పరిచేందుకు పీలుగా రాష్ట్ర విద్యుత్ మండలి సమగ్రమైన విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమాన్ని తయారుచేసిందని, అయితే అందుకు అవ్యే ఖర్చులో కొంత భాగాన్ని అయినా విద్యుత్ మండలి భరించ గల్గినప్పుడు ఆ కార్యక్రమాన్ని పూర్తిగా అమలు జరపడం సాధ్యం అవుతుందని రాష్ట్ర విద్యుత్ మండలి అధ్యక్షులు శ్రీ సి. నరసింహం నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

సమగ్రమైన విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమం నిర్వహణకు 170 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వున్నదని ఈ కార్యక్రమాన్ని అమలు పరచడానికి విద్యుచ్ఛక్తి బోర్డువారు కనీసం 68 కోట్ల 40 లక్షల రూపాయలనైనా సమకూర్చుకోవలసి వుంటుందని, ఇప్పుడు ఆశక్తి విద్యుత్ మండలికి లేదని కూడా ఆయన చెప్పారు.

వర్తమాన సంవత్సరంలోనే విద్యుత్ మండలి 4 కోట్ల రూపాయల నష్టాన్ని ఎదుర్కొనవలసిన పరిస్థితి కన్పిస్తున్నదనిఆయనఅన్నారు.

జరిగిన సంవత్సరాలలో వచ్చిన నష్టానికి దాదాపు 17 కోట్లకైచిలుకువున్నది. ఇప్పుడు ఈ లోటులోగూడా ఈ నష్టం పెరుగుతుంది. ఇప్పుడు నాల్గవ ప్రణాళిక కాలంలో విధిగా అమలు జరుపవలసిన విద్యుచ్ఛక్తి కార్యక్రమాలు కొన్నివున్నాయి. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులను, పరిశ్రమలలో వస్తూత్పత్తులను పెంచడానికిగాను అమలుజరగవలసిన కార్యక్రమాలు ఇవి. ఈ పరిస్థితిలో దీని డబ్బు సమకూర్చుకోవడం ఎట్లాగాఅన్నవిషయం విద్యుత్ మండలికి ఒక పెద్ద సమస్య అయిపోయింది. అని ఆయన అన్నారు.

ఇన్ని కారణాలచే ఇప్పుడు—విద్యుత్ మండలి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవలసి వున్నదని ఇందుకు సబ్బంధి సహకారం కూడా పూర్తిగా అవసరం అని ఆయన వివరం చేశారు.

వివాహములు

విజయవాడ, మే 21—శ్రీ బి. రవీంద్రనాథ్ (పురపాలక సంఘ డైరెక్టరేటు, హైదరాబాద్) కుమారుడు శ్రీ ద్వారకనాథ్ (జాతీయ విత్తనాల కార్పొరేషన్, విజయవాడ) కు శ్రీ తీగల శ్రీనివాసరావుగారి కుమార్తె చి. సౌ. విద్యారాణికి 21 వ తేదీ ఉదయం ఇక్కడ అరండలుపేట వత్రంలో అతి వైభవంగా వివాహం జరిగింది. అనేక మంది బంధువులు, అధికారులు, ప్రముఖులు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఉన్నతాధికారులనేకులు కూడా శుభాకాంక్షలు పంపారు.

• • •

ఆంధ్రప్రదేశ్ ఎంపాయీస్ శాఖామాత్యులు శ్రీ తోట రామస్వామి తన పెదరుడు తోట సర్వారాయుడుగారి (వైర్మన్, తూర్పుగోదావరి జిల్లా, స్థానిక (గంథాలయసంస్థ) కుమార్తె చి. సౌ. సత్యవతిని శ్రీగట్టి సత్యనారాయణగారి కుమారుడు చి. సుబ్బారావుకు యిచ్చి వీరవరంలో వారి స్వగృహమందు అతివైభవంగా వివాహం జరిపించారు. ఈ వివాహమునకు పలుప్రాంతాల నుండి అనేకమంది అధికారులు, అనధికారులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖామాత్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, పెద్దాపురం సమితి అధ్యక్షులు మరియు కాకినాడ కోపరేటివు సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షులు శ్రీ వంతరాగారావు, శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు ఈ వివాహమహోత్సవానికి హాజరైరి.

• • •

విజయవాడ కట్టణ కాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీ వై. సి. రాఘవరావు కుమారుడు శ్రీ వై. ఆర్. జి. కె. ప్రసాద్‌కు శ్రీ పెద్ది సీతారామస్వామిగారి కుమార్తె చి. సౌ. విజయలక్ష్మి కి 20వ తేదీ ఉదయం వివాహం వైభవంగా జరిగింది. అనేకమంది బంధువులు, స్నేహితులు ఆశీర్వదించారు.

సింహావలోకనం:

కేంద్రంలో మార్పుల వడంతి: "ఫీపుల్సు కారు" పిచ్చ

ఢిల్లీలో రాజకీయాలలో వదంతులు, పూనుపోక కబుర్లు, పరోక్ష విధ, నగం నిజంతో కూడిన మాటలు, పూర్తిఅయిన కల్పన— వీటితో నిండివుంటాయి. ఇటువంటి కథలలో మధ్యే మధ్యే, కేంద్రమంత్రి మండలిలో మార్పులను గూర్చి మాటలుకూడా విన వస్తూ వుంటాయి. అప్పుడు అంతా ఏదో హుషారుగా, రుచియైన కష్టయం త్రాగుతున్నట్లు వుంటుంది. ఇటువంటి వార్తలే లేకపోతే రాష్ట్రపతి ఎన్నిక ఆనంతరం ఢిల్లీకి ఢిల్లీ చప్పబడి వుండేది. కేంద్రంలో మంత్రి మండలిలో మార్పులు ఏమో ముందుకు వస్తున్నాయని అనడం నిజానికి ఒక పరిపాటి అయిపోయింది. అదే విధంగా ఆ మార్పులు జరుగుతాయంటూ ప్రచారంలోనికి వచ్చే వార్తలను ఖండించడం కూడా పరిపాటి అయిపోయింది. పెద్దమంత్రులలోనే కాదు. చిన్నమంత్రులలో గూడా యీ మార్పులు జరుగుతాయట అనికొందరు అంటె, ఆసలు ఏమార్పు జరగదని ఇంకో కొందరు అంటూ వుంటారు. ఇది అంతా చూడగా యీ పదంతులు, ఈ పదంతులు ఖండన ఏరోపాగదత్తిలోపచ్చి ఢిల్లీకి క్రమ్ముకుంటున్నట్లు తోస్తూవుంటుంది. ఈదట్టపు పొగలో వెలుగు రేఖ ఏమన్నా తళుక్కుమంటుందా అని చూస్తాము., ఆతళుకుఏదో ఎక్కడో కన్పించీ కన్పించని విధంగా మెరుస్తున్నట్లు కన్పిస్తుంది.

శ్రీమతి గాంధి తమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసి ఇప్పటికి రెండు నెలలయింది. అప్పుడు ఆమె కొంత మంది జూనియర్ మంత్రులను మంత్రిమండలిలోనికుతీసుకోగలమన్న ఒక్కమాటను బహిరంగంగానే చెప్పివున్నారు. పార్లమెంటు తొలి సమావేశం జరిగినప్పుడు కొత్తగా పార్లమెంటుకు ఎన్నిక అయివచ్చిన సభ్యులు వున్నారంటే, వారిచాతుర్యము, శక్తి అందులో వ్యక్తం అవుతాయి. అటువంటి వారికి యీ మాట ప్రోత్సాహాన్ని చేకూర్చి వచ్చు. అంతే గాక మంత్రివర్గంలో తమకు తమకు తగినంత ప్రాతినిధ్యం లభించ లేదంటూ 'గుసినే' వారు కూడా వుంటారు. అటువంటి వారిని సాంత్వన పరచడానికి కూడా ఈమాట ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ పార్టీలోని హరిజన సభ్యులు, నాగాలాండు, నిఫా ప్రాంతాలనుంచి కాక తదితరమైన ప్రాంతాలనుంచి వచ్చిన ఆదివాసి జాతి ఎం. పీలు ఇటువంటి ప్రాతిధ్యాల విషయంలో కొంత కొంతగాపట్టుదలలు పోయారు. ఈమాటచెబితే విచిత్రంగా వుంటుంది గాని, ఎం. పీలుగా వచ్చిన స్త్రీలలోకూడా "సతాయింపు" దోరణి కొంత వరకు అభివ్యక్తం అవుతూవచ్చింది. ప్రధాన మంత్రి స్త్రీ అయి వుండిగూడా తమసంగతి ఏమో ఆమె పట్టించుకుని చూడలేదని వారు అంటూ వచ్చారు.

ఇప్పుడు ఈసందర్భంగా కొన్ని మాటలు వినవస్తున్నాయి. రేపు పార్లమెంటు సమావేశం ప్రారంభం అయ్యే లోపల మరికొంతమంది జూనియర్ మంత్రులను చేసుకోవాలని తాను ఉవలక్షిస్తూ వున్నట్లు ప్రధాన మంత్రి తమ మంత్రివర్గ సహచరులకే గాక, శ్రీకామరాజుకు కూడా తెలియ జేశారట., అయితే ఈవ్యవహారంలో కొంత తాళి వ్యవహరించడం మంచిదన్న అభిప్రాయం ఏదో కల్గినట్లు వుంది. అటువంటి అభిప్రాయం కల్గే వేళకు, మళ్లీ వదంతులు ప్రారంభం అయినాయి.

• • •

కేంద్ర మంత్రి మండలిలో యీమార్పులు జరగవచ్చునన్న వదంతులు ప్రారంభం కావడానికి ఒక కారణం వచ్చినట్లే తోస్తుంది. శ్రీ చాగ్లా పద్ధతి ప్రధాన మంత్రికి నచ్చినట్లు లేదు. ఆయన విషయంలో ఆమె మనస్సు అసంతృప్తిగా వున్నట్లు వుంది.

విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా సమర్థులు, పరాయణ బుద్ధితో పని చేసే లక్షణం కలవాడు. పార్లమెంటులో ఆయన చాలామంది మంత్రులకన్నా చాకచక్యంలోను, నేర్పులోను కూడా వ్యవహరించారు. కాని విదేశాంగ వ్యవహారాలను నడిపించడంలో మాత్రం ఆయన చాకచక్యం చూపించలేక పోతున్నారు. ఈ రంగంలో ఆయన నడిచిన పద్ధతిచూస్తే, ఇది చేతనైన వాడు నడిచే పద్ధతేనా అని పిస్తుంది. ఆయన సంచారం చేసిన ఒక రెండు దేశాలలో ఆదేశాల ప్రభుత్వాలు ఆయన తమకు అతిథిగా ఉండగానే, ఆయన బహిరంగంగా చేసి వున్న ప్రకటనలను ఖండించాయి. ఆ దేశాలలో తాను జరిపినట్లు ఆయన చెప్పిన మంతనాల సారాన్ని ఆ ప్రభుత్వాలు ఖండించాయి. ముఖ్యంగా ఇరాన్ ప్రభుత్వం అట్లా ఖండించిన అనంతరం శ్రీమతిగాంధి విజంగా అందోళన చెందారు. అట్లా ఆమె అందోళన చెందడం సహజం కూడాను. అయితే అంత మాత్రంతో ఆమె విదేశాంగ శాఖనుంచి శ్రీ చాగ్లాను తొలగించి ఆస్థానంలో ఇంకో ఎవరినో వేయడానికి ఇది సూచన సూచనగా ఉన్నదన్న వ్యాఖ్యానాలకు దిగిన వారు వున్నారంటే వారు గురికి బెత్తెడు కాదు, వెయిలు ఎడంగా మాట్లాడుతూ వున్నారనే అనవలసి వస్తున్నది.

శ్రీ చాగ్లా భవిష్యత్తును గురించి ఇట్లా తొందర పాటుతో అవసరమైన వ్యాఖ్యానాలు బయలు దేరాయిలంటే , అందుకు వెనుక కొంత కథ వున్నది కాబట్టే అని బయలు దేరాయి అని ఇక్కడ విశదంగా చెప్పుకోవలసి వుంది. ఏప్రిల్ నూర్చి 31లో రాజ్యసభలో శ్రీ చాగ్లా సభ్యత్వం అయిపోతుంది. అందువల్ల విదేశాంగ కార్యాలయంలో ఆయన స్థిరంగా ఉండిపోతారని ఎవరూ అనుకోలేదు. శ్రీమతి గాంధి తమ మాతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, శ్రీదినకోసింగ్ కోసం అయిన పదవి తాత్కాలికంగా శ్రీచాగ్లా సహించగల ఏర్పాటు జరిగినట్లు చెప్పుకోనుకూడా చెప్పు కున్నారు. అయితే శ్రీ దినేశ్ సింగ్ ఇప్పుడు తమకు అప్పగించబడిన వాణిజ్య శాఖలో తలమునకలుగా నిమగ్నులై పోయి వున్నారు. ఒకవేళ విదేశాంగ శాఖ లో ఒకవేళ ఇంకో మంత్రినే వేయవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రధాన మంత్రి ఆశాఖను తిరిగి శ్రీ స్వరణసింగ్‌కు అప్పగించే అవకాశాలు అధికంగా వున్నాయిగాని, శ్రీ దినేశ్ సింగ్‌కు ఆ శాఖను అప్పగిస్తారన డానికి ఆధారాలు కూడా ఆట్టే కన్పించటం లేదు. ఈమాట తెలిసే ఢిల్లీలో చాలామందినమ్మరు. అక్కడ పరిస్థితులు అట్లా వుంటాయి. అంతా అనుకోడం ఈవిదేశాంగ శాఖమీద

శ్రీ ఇందమల్ హోత్రా

శ్రీ దినేశ్‌సింగ్ ఎక్కువ పుక్కువ పెట్టుకు కూర్చున్నారని., ఆయన ఏదో విధంగా ప్రధాన మంత్రిని ఒప్పించి, ఆశాఖను చేతుల్లోనికి వచ్చేట్టు చేసుకుంటారనిన్నీ.

* * *

కేంద్రంలో మంత్రి మండలిలో ఏమో మార్పులు జరగవచ్చునని అనడానికి ఇంకో కారణం కూడా కన్పిస్తున్నది. పరిపాలనా సంస్కరణ సంఘం వారు ఒక వివేదిక సమర్పించారు. అందులో వారు కేంద్రంలో ఆయా శాఖల పునర్వ్యవస్థీకరణం ఎట్లా జరుగవలసి వున్నదీ వివరించి వున్నారు. వారు చెప్పిన పద్ధతి బాగాను కూడా వున్నది.

మామూలుగా అయితే ఆవివేదికకుపెద్ద అర్థాన్ని ఆపాదించి, అందువల్ల ఏమో జరిగి పోతుందని అనుకోవలసిన అవసరం వుండేది కాదు. ఆయా శాఖలలో మనుష్యుల మార్పు లేకుండా ఆశాఖలను పునః నిర్మాణం చేస్తే సరిపోతుందని అంతా అనుకునేవారు. కాని ఇప్పుడు యీ సంఘం రెండు కొత్త మంత్రిత్వ శాఖల ఏర్పాటును సిఫార్సు చేశారు. దానితో ఈమాట పుట్టింది. ఇంకా ఏమివుంది మంత్రి మండలిలో క్యాబినెట్ హోదా మంత్రుల సంఖ్య పందొమ్మిదికి పెరుగుతుందని, ఇంకో ఇద్దరు పెద్దమంత్రులను వేస్తారని అన్న ఒక్క మాట ప్రచారంలోనికి వచ్చేసింది.

శ్రీ సత్యనారాయణ సిన్హా వున్నారంటే ఆయన ఇంకా పోర్ట్ ఫోలియోలేని మంత్రిగానే వుంటున్నారు. ఆయనకు మాత్రం తనకు ఏదో ఒక పని అప్పగిస్తే బాగుండును అని వుంది. అందుకోసం ఆయన ఆటను టించికూడా పోతున్నారు. ఇప్పుడు ఈయన వ్యవహారంకూడా ఇచ్చట ఈసందర్భంలో విషమం అయిపోయింది. కేంద్రమంత్రి మండలిలో ఏవోమార్పులు జరగబోతున్నాయి అన్న మాటవుట్టగానే ఆ పదవులకోసం కాంక్షలు , ప్రతికాంక్షలు ఉద్భవం చెందాయి. వాసకురిసి పెలిసి ఎండ అంటూ రాగానే కుక్క గొడుగులు ఉద్భవిస్తూవుంటాయి. ఇచ్చట ఇప్పుడు ఈకాంక్షలు, ప్రతికాంక్షలు అట్లాగే ఉద్భవిస్తున్నాయి.

శ్రీ బి. ఆర్. భగత్ ప్రస్తుతం రక్షణ ఉత్పత్తి శాఖలో మంత్రిగా వుంటున్నారు. ఆయనకు ఒక అనుభవంవుంది. ఎంతోమంది సహాయమంత్రులు, క్యాబినెట్ మంత్రులు అయినారు. ప్రధానమంత్రి తన్నుమాత్రం సహాయమంత్రిస్థానంలోనే వుంచారు. అప్పుడు క్యాబినెట్ మంత్రులుగా చేయబడిన సహాయ మంత్రులలో అందరికీ తన అనుభవం కన్నా పెద్ద అనుభవం లేదు. రాజకీయంగా తనకు వున్న ప్రాముఖ్యతకన్నా పెద్దదైన ప్రాముఖ్యము కూడా లేదు. అందువల్ల శ్రీ భగత్‌కు అనుభంగా వుంది, అయితే ఇప్పుడు ఇచ్చట ఒకవిధంగా సమాధానం చెప్పవచ్చు. క్యాబినెట్ మంత్రులలో ఇప్పటికే దీపారు వారు ముగ్గురువున్నారు ఇప్పుడు నాల్గో వానిని కూడా చేర్చేస్తే, ఇతర రాష్ట్రాల వారితో తగాలు మొదలైనవి రావచ్చు. నిజంగా అప్పుడే వస్తున్నాయి కూడాను.

మొన్నటి ఎన్నికలలో శ్రీ రాజబహదూర్ వోడిపోయారు. ఆయన తర్వాత రాజస్థాన్‌కు కేంద్ర మంత్రిమండలిలో ప్రాతినిధ్యం లభించలేదు. ఇప్పుడు రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. శ్రీ పెన్. సి. మథుర్, శ్రీ నాథూలాల్ నీర్జాలు రాజ్యసభకు ఎన్నిక అయినారు. కేంద్రంలో అధికారంలో తనకు గూడా భాగం కావాలని రాజస్థాన్ అడుగుతూ వుంది. ఇప్పుడు రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నిక అయి వచ్చిన పెద్దలలో శ్రీ మథుర్, శ్రీ మొరార్జీ దేసాయి అని అంటున్నారు. అందువల్ల ఇటు ఢిల్లీలో కొత్త మంత్రుల సంగతిని గురించి ప్రచారంలోనికి వచ్చిన పేరుల్లో శ్రీ మథుర్ పేరుగాక, శ్రీ మొరార్జీ పేరు విన్పించడం ఇచ్చట గమనించ తగినవుంది.

ఇప్పుడు ఢిల్లీలో ఇంకో వదంతి గూడా ప్రబలితం అవుతున్నది. ప్రధానమంత్రి ఎంత వెదికినా, లండన్‌లో హైకమిషనర్ పని చేసేందుకు మనిషి అంటూ ఎవ్వరూ లభించడంలేదు. అమెరికాకు రాయబారి విషయం గూడా ఇట్లాగే వుంది. అందువల్ల ఇప్పుడు ప్రధానమంత్రి—ఈ రెండు పదవులను— తన సమీప వర్గంలో పని చేస్తున్న ఇద్దరు సీనియర్ సహచరులకు అప్పగించవచ్చునని ఆలోచన చేస్తున్నారన్నదే ఈ వదంతి యొక్క పరమార్థం.

మంత్రివర్గం మార్పులను గురించి సాగుతున్న అంతులేని ఇట్టి ప్రచారం వంటిదే "ఫీపుల్స్ కారు" ఉదంతం కూడాను. ఈ "ఫీపుల్సు కారు"పట్ల కొంతమంది ప్రేమ— అది ఏమిటో — అట్లా జాజ్వల్యమానంగా ప్రజ్వలిస్తూ వున్నది. మనుష్యులకు—ఎవరి అభిప్రాయాలు వారికి వుండటం సహజం. అందులో తప్పు కూడాలేదు. కాని ప్రభుత్వానికే ఈ "కారు" పిచ్చి పడలకుండా వున్నది అంటే, ఇచ్చట ఏదో దోషం వున్నదని అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నది. దేశం ఒక మూల కనిపిస్తే ఎరుగని ఆర్థిక రూపమయిన కష్టంలో పడి యాతన పడుతూ వుండగా, యీ "ఫీపుల్సు కారు" వినాదాన్ని పునరుద్ధరించడం అనే తేలిక మనస్సు ఇక్కడ ఎట్లా ఉద్భవం అవుతున్నదో అర్థం కాకుండా వుంది.

మారియా ఆంటోనెట్టిని గిలోటిన్‌లో పెట్టి, ఆమె తలను తరిగినప్పుడు, ఆ తల పడిపోవడం వృథా కాలేదు. ఆమె తత్వం అజరామరమై వెలుస్తూ వుంది. జనానికి పట్టెడు మెతుకులు దొరకడం లేదంటే' "వారు పంచబక్వ్య పరమాన్నాలు తినవచ్చుగదా"అని ఆమె అన్నదట. ఇప్పుడు మన పరిశ్రమల అభివృద్ధి శాఖను చూస్తూ వుంటే ఆపాట జ్ఞాపకం వస్తూ వుంది. జనం పడుతూ వున్న కష్టాలు బాధకు విరుగుడు "ఫీపుల్సు కారు"ను ఉత్పత్తి చేయడమేనని వీరు భావిస్తూ వున్నారు. ఇది మారియా ఆంటోనెట్టి, తత్వాన్ని ఆచరణలోనికి అచ్చము అనువదించడం లాగా వుంది.

ఈ మంత్రిత్వశాఖ ఆలోచనను అది పరిమళించకుండా త్రుంచి వేయడం ఇప్పుడు ముఖ్యంగా జరగవలసి వుంది. అర్థంలేని యీ ప్రాజెక్టును గురించి ఇప్పటికే కావలసినంత ధనము, మనుషూ కూడా వృథా అయిపోయింది. ఈ ప్రాజెక్టును గురించి పరిశీలన జరిపిన ఒకానొక సంఘం విదేశాలలో తిరిగి రావాలి అనుకుని, ఇట్లా తిరిగి వచ్చినందువల్ల బంగారం వంటి విదేశీద్రవ్యం కూడా కొంత వృథాగా ఖర్చయింది. జరిగిన పది ఏళ్ల లోను కేంద్ర మంత్రివర్గం ఈ చిన్నకారు ప్రాజెక్టును గురించి చేసినంత ఆలోచన, జరిపినంత చర్చ, ఎరువుల ఉత్పత్తిని గురించిగాని, దేశి రక్షణ విషయాన్ని గురించిగాని చేసి వుండలేదని, జర

గ్రామోద్యోగులకు చట్టబద్ధమైన రక్షణ

ఆలూరు తాలూకా సంఘము విజ్ఞప్తి

ఆలూరు, మే 20: సుప్రీంకోర్టు తీర్పు పతితంగా గ్రామోద్యోగుల వ్యవస్థలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితిని తొలగించి, యిటి పరలో ప్రభుత్వం యిచ్చిన హామీలను నెరవేర్చి, గ్రామోద్యోగులకు చట్టబద్ధమైన రక్షణను కల్పించాలని కోరుతూ యిటీల యిక్కడ జరిగిన ఆలూరు తాలూకా గ్రామోద్యోగుల సమావేశం తీర్మానించింది.

జంట పట్టాదార్ల భాగములు నిర్మలయింపు బాధ్యత నుండి గ్రామోద్యోగులను తప్పించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ వై. సంజీవరావు మాట్లాడుతూ యిలా అన్నారు:

"ఆరేళ్ల క్రితం సుప్రీంకోర్టు గ్రామోద్యోగుల వంశపారంపర్యపు హక్కును రద్దు పరిచింది. ఉద్యోగ నియామకములలో అనాదిగా అవలంబింప బడుచున్న నియమము తొలగిపోయింది. గ్రామోద్యోగులుగా ఎవరినైనా నియమించ వచ్చునని అన్న భాగంలో అధికారులు ప్రవర్తించుచున్నారు. పుద్యోగములో నున్న వారిని ఏదో ఒక వంకపెట్టి తీసివేయడము, తాత్కాలికముగ ఉద్యోగమునుండి తొలగిన వారిని పనిలో ప్రవేశించకుండా చేయడము, తమకు నచ్చినవారిని నియమించడము జరుగుచున్నది. ఈ విషయమై గ్రామోద్యోగులు తీవ్రాందోళన జేయుచునే యున్నారు. వారి మొర ఆలకించువారు లేరు. ప్రభుత్వము పుద్యోగి నియామక ములకు సంబంధించి 5 పుత్తర్వులు వేసినది. వీటిని లెక్క పెట్టువారు లేరు. ఒక సందర్భములో పుపయోగపడిన ఉత్తర్వు మరొక సందర్భములో పనికి రాకుండా పోతున్నది. ఒకసారి ఒక ఉత్తర్వుకు చెప్పిన అర్థము మరొకసారి వేరు విధముగ నిర్వచింపబడుతున్నది. ఉద్యోగ నియామకములలో అధికారులు యిష్టానుసారముగ ప్రవర్తించుచున్నారు. ఫలితముగ నేడున్న గ్రామోద్యోగులకు లేదు. దీనిని అడుగువారే లేరు. కనుకనే గ్రామోద్యోగులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించవలయునని ఆందోళన చేయుచున్నారు. కల్పించెదమని రెండేండ్ల క్రింద ప్రభుత్వము హామీ యిచ్చింది. నేటివరకు దానిని నిలబెట్టుకోనకుండపోయినది. గ్రామోద్యోగుల సంస్థలో అనిశ్చిత పరిస్థితి నెలకొనినది. గ్రామోద్యోగులలో నిరుత్సాహము కలిగినది. ఉద్యోగ నిర్వహణము కుంటుపడినది. ఉద్యోగులకు పనుకడలేదు. బాధ్యత తగిన ప్రతిఫలము లేదు. బాధ్యతలు అనివార్యముగా పెరిగిపోయినవి. మాటిమాటికి జీతములు మిగుల్చి, రావలసిన అల్పవేతనాన్ని కూడా రానీయకుండా చేయుచున్నారు. ఇక ప్రయాణభత్యాల సంగతి చెప్పనవసరము లేదు. భత్యాలు యివ్వడ

మూలా వ్యయత డబ్బు యిచ్చినట్లుగ అధికారులు అగ్రహారములు చూపుచున్నారు. అనవసరమైన బాధ్యతలను పెంచుచు ప్రభుత్వము ఉత్తర్వులు చేయుచున్నది. ఉదాహరణకు జంట పట్టాల విభజన, జంటపట్టాదార్ల భాగములు నిర్మలయించు చెప్పమని గ్రామోద్యోగులు కోరబడియున్నారు. ఈ నిర్మలయమునకు తగినట్లుగా లెక్కలు వ్రాయబడడములేదు. భూమిపైన నున్న అనుభవమొకటి, లెక్కలలోనున్నది వేరొకటి నిర్మలయించడమెట్లని ప్రశ్నిస్తే ఏదోవిధంగా చెప్పండని అంటున్నారు. దీనికొక తహశీల్‌దారును నియమించియున్నారు. ఇది సాధ్యపడదు. భూమిపైనున్న అనుభవము ననుసరించి, హిస్సారు, ఆడంగలు, ఆకారివారి చిట్టా వ్రాయించండని రాయలసీమ సంఘము ప్రభుత్వానికి విన్నవించింది. కలెక్టర్లను కోరింది. విన్నపము పెడచెవినిపెట్టి యిప్పుడు జంట పట్టాలలోని భాగాలు మీరు చెప్పండని కోరడమేమి న్యాయము. జంట పట్టాలంటూ లేకుండా చేయడము, జాయింటు కుటుంబములుండువరకు సాధ్యపడదని. దీనికి గాను తహశీల్‌దార్లు సర్వేయర్లను నియమించి ప్రభుత్వ ద్రవ్యమును వ్యయపరుచుట శుష్కమైనదంగ. అనుభవము వేరుకు లెక్కలు వ్రాయించి తదనుగుణముగ పట్టాదార్ల పాసుబుక్కులు యిచ్చిన జంటపట్టాలు రగడ తొలగిపోవును. పట్టాదార్ల పాసుబుక్కుకూడా సూటిమాటికి అధికారులద్దకు పోకుండా రైతులకు సార్టిఫికేట్లుగ, ఎన్‌కంబెన్సు సర్టిఫికేట్లుగ బుణములు యిచ్చుటకు, ఉపయోగపడు రికార్డుగా ఆస్తి, అప్పుల వివరములతో చెల్లించిన మొత్తములకురశీదుగ ఉపయోగించునట్లు ఒక నమూనాను ప్రభుత్వానికి రాయలసీమ సంఘము సూచించింది. దానిని అమలులో పెట్టిన జంటపట్టాల బాధ తొలగిపోగలదు. రిజిస్ట్రేషన్ సందర్భములో సర్వే నెంబర్లలోని భాగములు అంగీకరించబడవని నియమ మేర్పరిచిన కొన్ని సందర్భములలో జంట సర్వే నెంబర్లు సబ్ డివిజన్ కాగలవు. అదనముగా ఉద్యోగులపైన పెట్టు భర్చుమిగలగలదు."

రాష్ట్ర వార్తలు

విశాఖ జిల్లా ఏజెన్సీ పాఠశాలలు

ఇద్దరు నిపుణులచే పరిశీలన: ప్రభుత్వ నిర్ణయం

విశాఖపట్నం, మే 20: విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాలలో ధర్మరాజు సభా నిర్వహిస్తున్న పాఠశాలలను పరిశీలించి నడిపిక నమర్థించవలసిందిగా కొండజాతుల సంక్షేమ డైరెక్టరు కార్యాలయం ఇద్దరు నిపుణులను పంపింది. ఈ పాఠశాలలలో చాలా వాటికి పేర్లడం కూడా కష్టమే. ఈ ప్రయివేటు పాఠశాలకు సంవత్సరానికి 12 వేలరూపాయలు గ్రాంటు అభిస్తున్నది.

ఈ పాఠశాలలను పరిశీలించనున్న అధికారులు అవి ఎలా నిర్వహింపబడుతున్నవో పరిశీలిస్తారు. ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగ మవుతున్నవో లేవో కూడా వారు పరిశీలిస్తారు.

ఈ ప్రాంతంలో ధర్మరాజుసభ 50 పాఠశాలలను నడుపుతున్నది. ఈ పాఠశాలలలో అయిదింటిని తాము యిటీవల తమ పర్యటనలో సందర్శించినప్పుడు అవి చాలా హీనస్థితిలో ఉన్నవని కొండజాతుల సంక్షేమ డైరెక్టరు శ్రీ పి. కమల మనోహరరావు తెలియజేశారు. అధ్యాపకులకు నెలకు యిచ్చే 200 రూపాయలు చాలవనీ, యీ పాఠశాలల సంఖ్యను 10కి తగ్గించి, స్థాయి పెంచాలని కూడా ఆయన అన్నారు.

విజయవాడ టాక్సీ కో-ఆపరేటివ్ సొసైటి విరాళం

విజయవాడ, మే 20: వీరులు రాష్ట్రవ్యాప్తమైన బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం చేసిన విజ్ఞప్తిని అనుసరించి విజయవాడ పట్టణటాక్సీ డ్రయివర్ల కోఆపరేటివ్ సొసైటి తరఫున అధ్యక్షులు శ్రీ కోడెపల్లి రామారావు 150 —లు విలువ గల 12 వీరలను విరాళంగా యిచ్చారని శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు ప్రకటిస్తున్నారు.

పన్నకారు రైతుల బుకింగులు

నంద్యాలలో రైతు కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి

నంద్యాల, మే 20: ప్రతి ఆదివారం సాయంత్రం నంద్యాల తాలూకా రైతు కాంగ్రెసు కార్యకర్తల సమావేశం శ్రీ బొడ్డా వెంకటరెడ్డి ఎం.ఎల్.ఎ. గారి అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది తీర్మానములను ఆమోదించారు:

పందరూపాయల లోపుగా రిపబ్యూడిపార్టుమెంటు దగ్గర అప్పుగా తీసుకున్న పన్నకారు రైతులను డిపార్టుమెంటువారు నానా ఇబ్బందులు పెడుతున్నారు. అందువేత పన్నకారు రైతులందరు పందరూపాయల లోపునా ఉన్న అప్పులను వసూలుచేయకూడదని ఉత్తర్వులు జారీచేయవలెనని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించడమైనది.

మనదేశంలో ఫొటోల ప్రదర్శనం

విజయవాడ, మే 20: భారతదేశ సంస్కృతి,స్వాతంత్ర్యతపమర స్వరూపం, ప్రకాశికా ప్రగతిని ప్రదర్శించు సుమారు 200 ఫొటోలతో కూడిన 'మన దేశం' ప్రదర్శనం యీ రోజు ఉదయం యిక్కడ ఏర్పాటు చేయబడింది.

భారతప్రభుత్వ సమాచార ప్రసార శాఖ సంచాలకత్వశాఖకు చెందిన హైదరాబాద్ ప్రదర్శన కార్యాలయంవారు గాంధిజీ మున్సిపల్ హైస్కూలులో ఏర్పాటు చేసిన యీ ప్రదర్శన యిక్కడ 26 వ తేదీనవరకు విస్తృతపరచబడుతుంది.

ప్రతిరోజు ఉదయం విద్యార్థులకు, సాయంకాలం పెద్దలకు యీ ప్రదర్శనం దర్శించటానికి అవకాశం కలిగించారు. ఈ ప్రదర్శన నిర్వహకులు శ్రీ ఎం. ఎ. పటేల్ అత్యంత శ్రద్ధతో యీ ప్రదర్శనం తిలకించవచ్చినవారిని కలుసుకుని వారికి ప్రదర్శనలోని వివిధ అంశాల వివరాలు తెలియచేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 7 గంటలకు ఫిల్మ్ ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడటంతో యీ ప్రదర్శనకు చాలామంది హాజరవుతున్నారు.

రైల్వే మెకానికల్ శాఖ ఉద్యోగుల వార్షికోత్సవం

విజయవాడ, మే 20—విజయవాడలోని రైల్వే మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం (మెకానికల్ శాఖ) ఇక్కడ వార్షికోత్సవం జరుపుకున్నది. నూతన సంవత్సరానికి ఎన్నికలు జరుపుకున్నారు. ప్రెసిడెంటులు షేక్ భాషా (గౌరవ అధ్యక్షులు), ఎం. ఎస్. ఏనుదుర్గం (అధ్యక్షులు), జి. రాజారావు, చిన్న పకీర్ (ఉపాధ్యక్షులు), ఇ. నారాయణరావు (కార్యదర్శి), వై. జగన్నాథరావు (కోశాధికారి), సి. హెచ్. కనకయ్య, ఎం. రాజశేఖరరావు, బి. సూర్యనారాయణ (సహాయకార్యదర్శులు)గా ఎన్నుకోబడ్డారు. 16 మంది కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

సంఘ కార్యాలయంలో జరిగిన ఈ సర్వసభ్య సమావేశానికి శ్రీ పి. సుబ్బరామయ్య అధ్యక్షత వహించి జెండా ఎగుర వేశారు.

డివిజన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి నిజయవాడ దొనకొండ శాఖల కార్యనిర్వాహకోద్యోగులు ఈ సమావేశానికి హాజరైనారు.

ప్రధమంలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు కె. శే. కె.ఎల్. నరసింహారావు మృతిని సభ్యులు సంతాపం ప్రకటించి ఒక నిమిషం లేచి నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ ఇ. నారాయణరావు జరూరుభాషల నివేదిక సమర్పించారు.

అధ్యక్షులు శ్రీ సుబ్బరామయ్య ప్రసంగిస్తూ, అనేక సంఘాలు పుండటంవల్ల ఉద్యోగులలో ఐక్యత విచ్ఛిన్నం కావటమే కాక ప్రభుత్వం సమకూరుస్తున్న సౌకర్యాలు పొందిటంలో కూడా వారు జాగు ఏర్పడుతోందని విచారం ప్రకటించారు. అందువల్ల ఈ సంఘాన్ని బలపరుస్తూ ఉద్యోగులు ఐక్యత సాధించు కోవాలని పుద్బోధించారు.

దొనకొండ బ్రాంచి అధ్యక్షులు శ్రీ పి.గురుస్వామి ప్రసంగిస్తూ,మెకానికల్ శాఖ చాలాకాలక పడిపుండదన్నారు.తాత్కాలికంగానిచేస్తున్నట్లు చెప్పబడుతున్న కార్మికులను కూడా రోజువారి వేతనం కార్మికుల లాగా పరిగణింపబడాలని, రోజువారి వేతనం 3 రూపాయలకు పెంచాలని యోగ్యతగల 4 వ తరగతి ఉద్యోగులకు కూడా కమర్షియల్ సిబ్బంది ఆపరేటింగ్ సిబ్బంది విధులు నిర్వహించగల అవకాశాలు ఇవ్వాలని కోరారు.

ఖాజవియరింగు సిబ్బందికు ఇబ్బందులకు శ్రీ చిన్న పకీర్ వివరించారు.

శ్రీ ఎం. ఎస్. ఏనుదుర్గం వందన సమర్పణ చేశారు.

సర్వే శాఖలో ఉద్యోగుల తగ్గింపు

పట్టాభిరామయ్య ప్రకటన

విజయవాడ, మే 20—సర్వేశాఖ అన్ని తరగతుల ఉద్యోగులను మొత్తం 750 నుండిని మే 1 నుండి తగ్గించి వేశారని, వారిలో 250 మందిని క్రింది తగతికి తరలించారని విజయవాడ ఎస్. జి. ఒ.ల సంఘ, సర్వే శాఖ కో ఆర్డినేటర్ శ్రీ జి. పట్టాభిరామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకారం చేసిన అనవసర తొలగింపులు చర్యవల్ల సిబ్బంది ఇబ్బందులో 25 శాతం తగ్గించబడిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అన్ని శాఖలలోను పొదుపు చర్యగా 10 శాతం ఖర్చు తగ్గించాలని అందుకు అవసరమైతే సిబ్బందిని కొంత తగ్గించాలని ప్రభుత్వం చేసుకున్న నిర్ణయం ఈ సర్వే శాఖకు వర్తించడం అని ఆయన స్పష్టం చేశారు.

ఈ శాఖలో సర్వేయర్లకు, డ్రాఫ్ట్స్‌మెన్‌లకు వారు చేసిన పనిని పట్టి జీతభత్యాలు చెల్లించటం జరుగుతుంది. ఈ పద్ధతివల్ల సర్వేయర్ శాఖలో ప్రతి సంవత్సరం సిబ్బంది ఖర్చు క్రింద 10 శాతం ఆదా పుంటూనే పుంది. అందువల్ల ప్రభుత్వంవారి పొదుపు విధానం ఈ శాఖలో ఎప్పటికంటే అమలులో పుంది.

ఈ విషయాన్ని మేమే మొదటి ధారంలో సంఘ ప్రతినిధులు రెవిన్యూ మంత్రి వద్దకు తాదుబారం చెల్లారు. ప్రత్యామ్నాయంగా జాదుంటు పట్టాల విభజనకు సిబ్బంది ఇది వరకే శాంక్షన్ చేయబడింది. కాబట్టి ఈ శాఖలో తగ్గించి వేసిన వాడందరినీ ఆ పనిలోకి తీసుకోవలసిందిగా కూడా కోరటం జరిగింది. రెవిన్యూ మంత్రి సావధానంగా నివి త్వరలోనే జాయింటు పట్టాల విభజన కార్యక్రమంలో పీరందరినీ తీసుకోవాలికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.

దీనివల్ల ఈ శాఖ ఉద్యోగులలో కొంత ఆశాభావం కలిగి సంతృప్తులై పున్న వరిస్థితులలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో ధనాభావంవల్ల భూమి సేకరణ దశలు 12 జూన్ 1 నుండి మూసివేయబడుతాయని, అందుమూలంగా 150 మంది డిప్యూటీ సర్వేయర్లు అనేకమందిజూనియర్లను కొలతకోసం గొలుసు పట్టుకొనేవారిని తగ్గించి వేయటం, 12 మంది డిప్యూటీ ఇన్స్పెక్టర్లను, 138 మంది సర్వేయర్లను క్రింది స్థానాలకు తగ్గించి వేయటం జరుగబోతోందని తమకు సమాచారం తెలియవచ్చిందని ఆ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేయబడింది.

అందువల్ల ఇకముందునుండి పనిలోనుండి ఎవ్వరిని తగ్గించకుండా, ఖర్చు తగ్గించివారిని జాయింటు పట్టాల విభజన కార్యక్రమంలోకి తీసుకోవాలని ఆ శాఖ మంత్రిని ఇతర అధికారులను కోరటానికి ఈ నెల 3వ వారంలో ఒక రాయబారవర్గం వెళ్లవలసి ఏర్పాట్లు చేయబడుతున్నాయి. అవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతిపక్షాల మధ్య సమైక్యత

సభాపతి పదవికి పోటీపై తెన్నేటి వివరణ

విజయనగరం, మే 20- పార్లమెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నన్ను ఖర్చులో పెద్ద జరిగిన సభలో ప్రసంగిస్తూ లోకసభలోని వివిధ ప్రయోజనాలలో ఒక మత్యం సాధించేందుకే. తమను సభాపతి పదవికి అభ్యర్థిగా నామినేట్ చేయడం జరిగింది. ఎన్నికలలో విజయం సాధించాలనే ఉద్దేశంతో కాదని వివరించి, రాష్ట్రపతి ఎన్నికల ఫలితంగా ప్రతిపక్షాలలో చెప్పుకోదగినంత సమైక్యతం కుదుటపడిందని అన్నారు.

దేశంలో అపార పుష్కల విషయం ప్రజలు ఏమీ, కోట్లకు కోట్లు ఖర్చు పెట్టి ఎక్కడనుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలి అని బదులు 10 లక్షల ఎకరాలను వెంటనే సాగులోకి తెచ్చే వాగుగున్న సాగరు ఎంతో భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడంమేలని, కేంద్రంనుండి సరిగా తగినంత డబ్బు అందకపోవడంవల్ల ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి కాక పోవడం జరుగుతుంది, ప్రాజెక్టు ఖర్చు అంచనా కూడా ఏటేటా పెరిగిపోతున్నదని చెప్పారు.

ఆహార సమస్యను పర్యించి, ప్రభుత్వానికి తగిన సూచనలు సూచించేందుకు ప్రతి నెలా సమావేశాలు ఏర్పాటు చేయడం నుండిదని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయత లేక పోవడం పరస్పర విరుద్ధమైన విధానాలను అవలంబించడం వీటివల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నవని అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయం గోకులలో వివిధ రాష్ట్రాల ప్రతినిధుల సమక్షంలో కృషి చేస్తానని అన్నారు. ప్రముఖ పార్లమెంటు సభ్యులతో ఒక రాయబార వర్గం త్వరలోనే ప్రధాని మంత్రిని, ఆర్థిక మంత్రిని కలుసుకొని, ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ప్రజల అభిప్రాయాన్ని గౌరవించవలసిందిగా నచ్చజెప్పగలదని శ్రీ తెన్నేటి వెల్లడించారు.

పోలవరం సంగతి ప్రస్తావించగా, దుర్వ్యయానికి దిగజారకపోయినా, ఇదికూడా ఒక ఆంధ్రదేశమని పరిగణించబడుతుందని జవాబు చెప్పారు.

శ్రీ బజ్జిలిసెట్టి రామారావు (జనసంఘం) ఎం. ఎల్. ఎ. కూడా ప్రసంగించారు.

వెల్లటూరులో శంకరాచార్య జయంతి

వెల్లటూరు, మే 20—శ్రీ శంకర సేవా సమితి ఆధ్వర్యంలో ఇక్కడ శ్రీ సిద్ధి గణపతి ఆలయంలో శ్రీ జగద్గురు శంకరాచార్య జయంతి ప్రథమ సప్తాహ మహోత్సవం వారం రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహింపబడింది.

10 వ తేదీ ఉదయం మంగళ వాద్యములతో నగర సంకీర్తనచేసి విగ్నేశ్వర పూజ, అఖండ స్థాపన మొదలగు వైదిక కార్యక్రమంతో ఉత్సవం ప్రారంభమయింది. అవతరం జరిగిన సభకు శ్రీ తాడికొండ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కవుతా కోటయ్య శాస్త్రి స్వాగతం పలికారు. శ్రీ ముక్కవూడి నారాయణశాస్త్రి మాత్రాభిన్న ప్రవచనము, నాదూరి విశ్వనాథశాస్త్రి, ఇంగువ వాసుదేవశాస్త్రి, నాగరాజ సుబ్బారావుగార్ల తరంగ గానము, శ్రీ వాడిపేయూజం వెంకటేశ్వర శాస్త్రి పురాణ కాలక్షేపం, శ్రీ బుర్రా శివరామకృష్ణశాస్త్రి హరికథ జరిగాయి.

మరునాటిరోజు శ్రీ నృసింహానంద భారతి స్వాములవారి ప్రవచనం, శ్రీమతి బాలా త్రిపురసుందరమ్మ సువాసినులచే గౌరీపూజ, శ్రీ త్రిపురారిభట్ల శ్రీరామమూర్తి హరికథ జరిగాయి.

మరునాడు శ్రీయుతులు ర్యాలి పిచ్చయ్య, చిట్టా సూర్యనారాయణగార్ల తరంగ కాలక్షేపం, శ్రీ కుందుర్తి నరసిదాసు ప్రవచనం, శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి హరికథ జరిగాయి.

13 వ తేదీ శ్రీ జొన్నలగడ్డ శివశంకర శాస్త్రి అధ్యాత్మ రామాయణగానం, శ్రీ కరెడ్ల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారి హరికథ జరిగాయి.

14 వ తేదీ వేదపారాయణము, శంకరునకు అర్చనాదులు, శ్రీయుతులు ఏలేశ్వరపు హనుమంతరావు, మూరి రామకోటిశాస్త్రిగారల ప్రవచనం, శ్రీ కుప్పా విశ్వనాథ శాస్త్రి హరికథ జరిగాయి.

15 వ తేదీన 24 మంది ధనవంతులు సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా చేశారు. స్త్రీల కార్యక్రమం, శ్రీ కవుతా కనకసుందర శాస్త్రి ప్రవచనం, శ్రీ కోడూరి విశ్వనాథం హరికథ జరిగాయి.

చివరి రోజున వటువులతో వ్రేడకములతో పట్టాభిషేకోత్సవం, శ్రీ వారికి, సీతారాములకు అంబారి వుత్సవం జరిగాయి.

గుంటూరులో శ్రీ రామానుజ జయంతి ఉత్సవం

గుంటూరు, మే 20—ఇక్కడ అగ్రహారంలో చిత్రకూటమునందు ఈ నెల 13వ తేదీన విశిష్టాద్వైతాచార్య శ్రీ రామానుజాచార్య జయంత్యుత్సవం జరుపుదలంగా జరిగింది. ఈ సందర్భములో జరిగిన సభకు మధ్యక్షత శ్రీ ఎల్లేళ్ల ప్రధానార్యులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. నరసింహాచార్య "యతిరాజ వింశతి"ని పఠనం చేశారు. శ్రీ జయిల నమ్మాళ్వార్, శ్రీ వింజమూరి శ్రీనివాసాచారి గారలు ప్రసంగించారు.

ఈ సందర్భమున శ్రీ చీరాల వెంకటేశ్వర్లు గారి కచేరి జరిగింది. శ్రీ తదలవాడ సుబ్బయ్య వాయులీనం, శ్రీ ఆకులమస్తాన్ రావు గుప్త, మృదంగం, శ్రీ ఎం. తిరుపతి స్వామి కంజిర వాయించారు. శ్రీ ఎం. వెంకట్రావు కళాకారులకు నూతన వస్త్రాలు యిచ్చి సత్కరించారు. శ్రీ ఎం. వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

యడ్లపల్లి ఆలయాల ధర్మకర్తలు

తెనాలి, మే 20: తెనాలి తాలూకా యడ్లపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తలుగా ఈ క్రిందివారిని దేవాదాయ ధర్మాదాయ బోర్డువారు నియమించారు:

శ్రీయుతులు దాసరి శివగంగాధరశాస్త్రి మువుళీశ్వరరావు (మేనేజింగ్ ట్రస్టీ), శ్రీ మేనుమూరి వెంకట రమణరావు, అలపర్తి వెంకటరంగారావు, త్రిపురనేని శ్రీరాములు, ఆలపాటి నారాయణ,అలపర్తి వెంకటరామయ్య.ఎళ్లపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తలుగా ఈ క్రిందివారిని దేవాదాయ ధర్మాదాయ బోర్డువారు నియమించారు.:

శ్రీయుతులు మన్నె రాధాకృష్ణమూర్తి (మేనేజింగ్ ట్రస్టీ) గుమ్మడి రాధాకృష్ణమూర్తి, ఆరుమళ్ల హనుమంతరావు, రామినేని పరమేశ్వరరావు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 20

Applications are invited for undermentioned posts. Age as on 1.1.67 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of 3 years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 19th June, 1967 (3rd July, 1967 for applicants from abroad). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 2, 3, 11, 19 and 21 permanent. Posts at S. Nos. 13 and 14 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 4, 5, 6, 7, 8, 9, 10, 12, 15, 22, 24 and 30 temporary but likely to be made permanent. Posts at S. Nos. 16 and 18 temporary but likely to continue indefinitely and some of them to become permanent. Posts at S. Nos. 1, 17, 20, 25, 26 and 27 temporary but likely to continue indefinitely. Post at S. No. 23 temporary but likely to continue on long term basis. Posts at S. Nos. 28 and 29 temporary but likely to continue.

Two posts at S. No. 16, six posts at S. No. 17, 3 posts at S. No. 18 and post at S. No. 20 reserved for Scheduled Castes candidates. One post at S. No. 16, 3 posts at S. No. 17, one post at S. No. 18, and posts at S. Nos. 12, 24 and 29 reserved for Scheduled Tribes candidates. Post at S. No. 13 reserved for a Scheduled Caste/Scheduled Tribe candidate. If no such suitable candidates are available, all posts are to be treated as unreserved.

1. ONE STATISTICIAN, REGIONAL OFFICE (TOBACCO DEVELOPMENT), MADRAS, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Economics/Statistics/Mathematics/Commerce/Agricultural Economics/Agriculture of a recognised university or equivalent. (ii) About two years' experience in application of statistical methods to economic problems or to agricultural problems with special reference to field experiments, or about two years' research experience in Agricultural Economics.

2. ONE HEAD OF DEPARTMENT IN MECHANICAL ENGINEERING, POLYTECHNIC INSTITUTE, NARSINGARH, TRIPURA. Pay Rs. 600—40—1000. Age 40 years and below. Qualifications essential (i) At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About five years' professional experience including about two years in teaching.

3. ONE LECTURER IN MECHANICAL ENGINEERING, GOVERNMENT POLYTECHNIC, SUNDERNAGAR, HIMACHAL PRADESH. Pay Rs. 350—350—380—30—590—EB—30—770—EB—40—850. Age 35 years and below. Qualifications essential: At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent.

4. ONE LECTURER IN EDUCATION, B.T. (S.T.T.) COLLEGE, AGARTALA, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 275—15—350—20—390—EB—20—550—EB—20—650. Age 35 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Education (Two years' course) from a recognised university. (ii) Post-graduate Teachers' Training degree or equivalent diploma.

5. TWO SALES TAX OFFICERS, FINANCE DEPARTMENT, GOVERNMENT OF GOA, DAMAN & DIU. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent preferably in Commerce or Economics. (ii) Associate Membership of Institute of Chartered Accountants. *OR* About three years' experience in commercial accounts in a responsible capacity in Government or a semi-Government organisation or in a commercial or banking firm of repute or in a firm of chartered accountants of standing.

6. ONE DIRECTOR, CENTRAL FORENSIC SCIENCE LABORATORY, HYDERABAD, MINISTRY OF HOME AFFAIRS. Pay Rs. 1600—100—1800. Age preferably 50 years and below. No relaxation for Government servants. Qualifications essential (i) M.Sc. in Chemistry / Physics / Botany / Zoology Physiology/Forensic Science or degree in Medicine with degree in Chemistry of a recognised university or equivalent. (ii) Training in modern methods of analysis. (iii) About 15 years' research experience as evidenced by published papers in any one of the above subjects.

7. ONE ASSISTANT DIRECTOR (CHEMISTRY), CENTRAL FORENSIC SCIENCE LABORATORY, HYDERABAD, MINISTRY OF HOME AFFAIRS. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Chemistry or Forensic Science of a recognised university or equivalent. (ii) About seven years' research experience in analytical methods.

8. ONE ASSISTANT DIRECTOR (BIOLOGY), CENTRAL FORENSIC SCIENCE LABORATORY, HYDERABAD, MINISTRY OF HOME AFFAIRS. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Zoology with Botany in B.Sc. or Master's degree in Forensic Science of a recognised university or equivalent. (ii) About seven years' research experience in analytical methods.

9. ONE ASSISTANT DIRECTOR (PHYSICS), CENTRAL FORENSIC SCIENCE LABORATORY, HYDERABAD, MINISTRY OF HOME AFFAIRS. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Physics or Forensic Science of a recognised university or equivalent. (ii) About seven years' research experience in analytical methods.

10. ONE JUNIOR SCIENTIFIC OFFICER, CENTRAL FORENSIC SCIENCE LABORATORY, HYDERABAD, MINISTRY OF HOME AFFAIRS. Pay Rs. 350—25—500—30—650—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Zoology with Botany in B.Sc. of a recognised university or equivalent. (ii) About two years' experience in analytical methods.

11. ONE DISTRICT INSPECTOR OF SOCIAL EDUCATION, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 325—30—475—35—545—EB—35—825—EB—35—1000. Age 45 years and below. Qualifications essential (i) Degree of a recognised university. (ii) Social Education Organiser's Training. (iii) At least five years' of field experience in social education organisation.

12. ONE SPECIAL OFFICER, PILOT PROJECT, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 200—10—420—15—450. Age 30 years and below. Qualifications essential (i) Degree of a recognised university. (ii) Training in educational statistics. (iii) About two years' experience in field work of inspection with special reference to educational projects and statistical work.

13. ONE DEPUTY KEEPER (MANUSCRIPTS), NATIONAL MUSEUM, NEW DELHI, MINISTRY OF EDUCATION. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 45 years and below. Qualifications essential (i) Master's degree of a recognised university or equivalent in Indian History or Sanskrit, or Pali or Prakrit or Persian or Arabic with special knowledge of Epigraphy, Manuscripts and Calligraphy. (ii) Diploma in Museology and three years' experience in a museum of standing or a comparable institution. *OR* Five years' experience in a museum of standing or a comparable institution. (iii) Research experience with evidence of published research work in the field of manuscripts and farmans. (iv) Practical experience and training in the field of manuscripts and farmans.

14. ONE EXTENSION OFFICER, CENTRAL INSTITUTE OF FISHERIES TECHNOLOGY, ERNAKULAM, MINISTRY OF FOOD, AGRICULTURE, COMMUNITY DEVELOPMENT AND COOPERATION (DEPARTMENT OF AGRICULTURE). Pay Rs. 400—40—800—50—950. Age 40 years and below. Qualifications essential (i) Master's deg

రణజిప్పు ఇజ్రేల్ సంక్షోభం:

నాసర్ వైఖరికి ఇందిరాగాంధీ మద్దతు

సిరియాకు అండగా నిలవాలని అరబ్‌లీగ్ దేశాల దృఢ నిర్ణయం

కైరో, మే 21: మధ్య ప్రాచ్యంలో ప్రస్తుత సంక్షోభంలో అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌కు, అరబ్‌లకు భారత్ మద్దతును ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న వ్యక్తం చేశారు.

అరబ్ రిపబ్లి అధ్యక్షుడు నాసర్ పంపిన సందేశానికి శ్రీమతి ఇందిరాగాంధి సమాధానం పంపుతూ, ఈ పరిణామాల వల్ల భారత్ ఎంతో ఆందోళన చెందుతున్నదని, సిరియాకు ప్రమాదం కలిగించే విధంగా ఇజ్రేల్ నాయకులు చేస్తున్న ప్రకటనలను ఆందోళనతో గుర్తించినదని అన్నారు.

ఒక దేశం అంతరంగిక వ్యవహారాలలో మరొక దేశం జోక్యం చేసుకోడానికి అనుమతించరాదన్న అరబ్ రిపబ్లిక్ అభిప్రాయంతో భారత్ ఏకీభవిస్తున్నదని, ముందు జాగ్రత్తకై అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల హర్షం వ్యక్తం చేసింది.

అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఉద్దేశం ఉద్రిక్తతను పెంపొందించడంకాదని, ప్రమాదానికి గురి అయి మరొక అరబ్ దేశానికి సహాయం చేసేందుకు సన్నద్ధంగా మాత్రమే అది చర్యలు తీసుకున్నదన్న విషయం వల్ల భారత్ సంతృప్తి చెందినదని ఈ సందేశంలో పేర్కొనబడింది.

శ్రీమతి ఇందిరా గాంధి సందేశాన్ని నిన్న సాయంత్రం భారత రాయబారి శ్రీ పంత్, అరబ్ రిపబ్లి విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ రఖ్‌దీకు అందజేశారు.

గోల్డ్‌బర్గ్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, మే 21—మధ్య ప్రాచ్యంలో ఐక్యరాజ్య సమితి సేనలు వుండడం ఆ ప్రాంతంలో శాంతికి ప్రధానమని అమెరికా భావిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ గోల్డ్‌బర్గ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

సిరియాకు అరబ్ రాజ్యాల మద్దతు

కైరో, మే 21—అరబ్ దేశాలు తమ మధ్య కల విభేదాలు విస్మరించి ఇజ్రేల్‌నుంచి ముప్పును ఎదుర్కొనేందుకు సిరియాకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నవని పి. టి. ఐ. విలేఖరి లాజరస్ వ్రాస్తున్నారు.—

ఒక్క టునీసియా తప్ప అన్ని అరబ్ దేశాలు సమావేశమైన నిన్నటి అరబ్ లీగ్ మండలి సమావేశంలో ఏ అరబ్ దేశంపైనైనా జరిగే దురాక్రమణను అన్ని అరబ్ దేశాలపై దురాక్రమణగా భావించడం జరుగుతుందని ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించినవి. అటువంటి సందర్భంలో దురాక్రమణను ప్రతిఘటించడానికి అన్ని అరబ్ దేశాలు తమ బాధ్యతలను నిర్వర్తించగలవని పేర్కొన్నవి. సిరియాకు వ్యతిరేకంగా ఇజ్రేల్ బాహాటంగా ప్రమాదకారి కావడం వల్ల, సరిహద్దులో ఇజ్రేల్ దళాల కేంద్రీకరణ వల్ల ఈ తీర్మానంలో అందోళన వ్యక్తం చేశారు. సిరియా, అరబ్ రిపబ్లిక్‌ల వైఖరిని ఈ తీర్మానం బలపరచినది.

ఇజ్రేల్ రంగంలో అరబ్ రిపబ్లిక్ దళాల కమాండర్ జనరల్ అబ్దుల్ మొహెసిన్ కమాల్ మార్షల్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, ఇజ్రేల్ తీవ్రంగా దాడి జరిపినప్పుడు మాత్రమే సరిహద్దు సంఘర్షణ ఏర్పడుతుందని చెప్పారు.

నిన్నటి అరబ్ లీగ్ సమావేశానికి ఈజిప్టు, ఇరాక్, సౌదీ అరేబియా, సిరియా, లెబనాన్, జోర్డాన్, ఎమెన్, ఏథియా, సూడాన్, మొరాక్, కువైట్, అల్జీరియా దేశాలు హాజరైనవి.

ఈజిప్టు ఇజ్రేల్ సరిహద్దునుంచి ఐక్యరాజ్య సమితికి చెందిన శాంతి సేనలు ఉపసంహరించబడిన తర్వాత ఈ అరబ్ లీగు మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశం రాయభారుల స్థాయిలో జరిగింది. ఈ సమావేశానికి హాజరు కానిటునీసియా, పాలస్తీనా సమస్యపై వచ్చిన వివాదంలో అరబ్ లీగ్ కార్యకలాపాలన్నింటిని బహిష్కరిస్తున్నది.

సమితి శాంతి సేనల నిష్క్రమణంతో ఈజిప్టు సరిహద్దులో ఇప్పుడు ఇజ్రేల్—అరబ్ సేనలు ఎలియుఖంగా నిలవి వున్నవి. ఇజ్రేల్ అత్యవసరపరిస్థితిని ప్రకటించి, సైనిక సమీకరణకు పిర్యాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. సైనిక సమీకరణకు ప్రకటన వెలువడకపోయినప్పటికీ, ఇప్పటికే రిజర్వు దళాలను అనంశ్యాకంగా పిలిపించడం జరిగిందని తెలుస్తున్నది. తమను కవ్వించినట్లయితే ఇజ్రేల్ తను విధంగా పరిరక్షించుకోగలదని ఇజ్రేల్ ప్రధానమంత్రి జాల్మన్ షజార్ మొన్న రాత్రి పార్లమెంట్‌లో ప్రకటించారు.

సమితి శాంతిసేనల ఉపసంహరణకు విస్మరించి చరిత్రాత్మకమైన నాజా టెలి అవివ్ రోడ్డులోని రాయభారం వాకీ ఉన్న సిరియాలోని సమితి పతాకాలను క్రిందికి

Printed and Published for Nagesware Rao Estates Private Ltd by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor : S Sambhu Phone : Vijayawada 5667 5226.

ఆర్. టి. సి. సిబ్బంది సమ్మె

23 అర్ధరాత్రి నుంచి

విజయవాడ, మే 20—ఈ నెల 23 వ తేదీ అర్ధరాత్రినుంచి రోడ్డు రవాణా కార్పొరేషన్ సిబ్బంది సమ్మె చేయాలన్న నిర్ణయంలో మార్పులేదు. ఆ నాటినుంచి నిరవధిక సమ్మె కొనసాగించాలని కేంద్ర కార్యాచరణ సంఘం నిర్ణయించింది.

ఆర్. టి. సి. కేంద్ర కార్యాచరణ సంఘం అత్యవసర సమావేశం ఎన్. జి. ఓ. ల భవనంలో శ్రీ ముక్కుంద మొహియుద్దీన్ అధ్యక్షతన జరిగింది. అన్ని డివిజనుల సభ్యులు, వివిధ డిపోల కన్వీనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కార్యదర్శి నివేదికను సమర్పిస్తూ ఇది వరలో సమ్మె వాయిదారు కారణాలు, సంయుక్త కార్యాచరణ సంఘం నియామకం, ఈ నెల 23 అర్ధరాత్రినుంచి సమ్మెకు సంయుక్త కార్యాచరణ సంఘం నిర్ణయించడం వగైరా అంశాలను వివరించారు. మొన్నటి మేనేజిమెంటుతో జరిగిన సమాలోచనల విఫలం కావడంతో సమ్మె ప్రారంభించడం మినహా మరొకమార్గం లేదని తెలియజేశారు.

వివిధ డిపోల ప్రతినిధులు ప్రసంగిస్తూ సమ్మెకు సిబ్బంది సిద్ధంగా వుందని వివరించారు.

కేంద్ర కమిటీవారు నేటి సమావేశం ఒక తీర్మానంచేస్తూ తాము కోరిన 30 శాతం తాత్కాలిక సహాయం సంగతి మధ్యవర్తి పరిశీలనకు పంపడంలో ప్రభుత్వం చర్య పట్ల ఆందోళనను ప్రకటించారు. జనరల్ మేనేజరు విజ్ఞప్తి ప్రకటనలోని బెదిరింపులను నిరాకరించారు. ఇలాంటి బెదిరింపులను పాటించరాదని సిబ్బందిని కోరారు.

ఇంతవరకు నడిచిన వ్యవహారాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాత ఈ నెల 23 అర్ధరాత్రినుంచి నిరవధిక సమ్మె చేయాలని సంయుక్త కార్యాచరణ సంఘం చేసిన నిర్ణయాన్ని హృదయ పూర్వకంగా బలపరచారు.

—:o:—

డాంగ్‌హో, మే 20: అమెరికా, దక్షిణ వియత్నాం సేనలు నిన్న జెన్‌హోల్ నది సరిహద్దు వరకు త్రోసుకుని వచ్చినవి. ఉత్తర దక్షిణ వియత్నాంల మధ్య విస్పష్టమైన సరిహద్దులలోకి ఈ సేనలు పెద్ద ఎత్తున చొచ్చుకొని రావడం ఇదే మొదటిసారి.

కేంద్ర సిబ్బందిపై అవినీతి కేసులు

న్యూఢిల్లీ, మే 19: కేంద్రప్రభుత్వోద్యోగులపై వచ్చిన 6000 లకుపైగా అవినీతి కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి.

వీటిలో దాదాపు 2 వేల కేసులు రెండేళ్ల నాటివి. కొన్ని అంతకంటే పాతవి కూడాను.

అధికారులు అనుసరిస్తున్న "జాగురూకతులే" ఈ జాప్యానికి ప్రధాన కారణమని తెలియచ్చింది.

సాక్ష్యాలు రాకపోవడం ఈ ఎద్దుతులలో ఒకటి. వారిని బలవంతంగా హాజరుపరచే అధికారం ప్రభుత్వానికిలేదు.

సాక్ష్యాలను సర్వంధంగా హాజరుపరచేందుకు అవకాశమిచ్చే చట్టం తీసుకుచ్చే విషయం దేశీయాంగశాఖ పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

ఘెరావోల నిర్మూలనకు చర్యలు అవసరం

బెంగాల్ ముఖ్యమంత్రికి వాణిజ్య సంఘాల ప్రతినిధుల స్పష్టీకరణ

కలకత్తా, మే 20: "ఘెరావో"లను నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేతప్ప పరిశ్రమలలోనిబ్బంది తొలగింపు, తగినంతపని లేమి వ్యక్తి సోడిచడం, మూసివేత వంటి చర్యలు తీసుకున్నవంటి ప్రాణసూర్తి చర్యలకు పూనుకోవడం ప్రభుత్వం నిదానించి దీనికున్న సంఘం స్వరూప భావం విషయమై చర్చించి ప్రయోజనం లేదని నగరంలోని వివిధ వాణిజ్య సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. నీరు లంటి ఈ జరిగిన త్రైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు.

కార్మికులకు, యజమానులకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ ఒక ప్రాథమిక్ ట్రిబ్యునల్ అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించి త్రైపాక్షిక సమావేశంలో ప్రతిపాదించబడింది. పరిశ్రమలలో నిబ్బంది తొలగింపు, తగినంత పని లేమి వ్యక్తి సోడిచడం, మూసివేయడం వంటి చర్యలు తీసుకున్న సందర్భాలను గూర్చి ఈ సంఘం సంప్రదించి జరపాలని సూచించారు. నిర్దిష్ట వ్యవధిలో నిబ్బందిని యజమానులు తొలగించేయకుండాగాని, నిబ్బందిని ఘెరావోలకు పూనుకునేటంతగాని ఏకపక్షంగా నిర్ణయించుకోరాదనికూడా ప్రతిపాదించబడింది.

"ఘెరావోలు చట్టవిరుద్ధమని ప్రభుత్వం ప్రకటించడం అత్యంతావశ్యకం. కార్మికులు ఇలాంటి బెదిరింపు ఎద్దుతులకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి"అని వాణిజ్య సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమిష్టిగా వ్రాసిన ఒక లేఖలో తెలియజేశారు.

లకిపాలో రైల్వే ఉద్యోగుల ప్రదర్శన

కలకత్తా, మే 20: సుమారు రెండు వేలమంది రైల్వే ఉద్యోగులు తూర్పు రైల్వే కేంద్ర కార్యాలయం ముందు కరువు భత్యం అమలుపై మెమొరాండమ్ సమర్పించి గంటలు ప్రదర్శనలు చేశారు. జనరల్ మేనేజరు శ్రీ వి. టి. నారాయణ్ కారును అడ్డగించేసి మెమొరాండమ్ స్వీకరించారు. ఆ తర్వాత కారును వెళ్ళనివ్వారు.

పార్లమెంటులో సమైక్య ప్రతిపక్ష నిర్మాణం

స్వతంత్రపార్టీ విముఖత: అతివాద వర్గాలతో కలయికకు నిరాకరణ

న్యూఢిల్లీ, మే 20: కేంద్రంలోని విభిన్న ప్రతిపక్షాల మధ్య పెక్కు ఆర్థిక, రాజకీయ సమస్యలపై తీవ్రమైన విరుద్ధ భావాలు వున్నందున సమైక్య ప్రతిపక్ష నిర్మాణానికి అవకాశం ఎంతమాత్రం లేదని అఖిల భారత స్వతంత్రపార్టీ నాయకత్వం అభిప్రాయపడుతున్నది. అందులో కమ్యూనిస్టులతో కలయికను అది ఎంతమాత్రం వాంఛించడం లేదు

అఖిల భారత స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డు నేడిచ్చట సమావేశమై పార్లమెంటులో ప్రతిపక్షాల సహకార సమస్యలను గురించి చర్చించింది. నిర్ణీతమైన విధానమన్నవిషయమై ఉమ్మడి దృక్పథం అవేది ఆయా సందర్భాలలో కలిగి వుండ వచ్చును కాని, అతివాద దోరణికి చెందిన పార్టీలతోపూకుమ్మడి ఒప్పందానికి రావడం సాధ్యపడదని ఈ చర్చలలో వ్యక్తమైనట్టు తెలుస్తున్నది. అయితే వివిధ ఆర్థిక, రాజకీయ సమస్యలపై ధాదాపు ఒకేరకమైన అభిప్రాయాలు కలిగిన పార్టీలతో సన్నిహిత సంబంధాలు కలిగి వుండవచ్చునన్న సూచనలు కూడా వచ్చాయని తెలుస్తున్నది.

పార్లమెంటులో ప్రశాంతంగా చర్చలు

న్యూఢిల్లీ, మే 20: వివిధ రాజకీయ పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు 50 మంది వ్యక్తిగతంగా ఎవ్వరికి వారు పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రాంసుభాగ్ సింగ్‌ను కలుసుకొని, పార్లమెంటులో హింసాదాగాను, ప్రశాంతంగానుచర్చలుసాగేటట్టు చేయడాన్ని గురించి చర్చలు జరిపారు. ప్రజాక్షేమానికు సంబంధించిన సమస్యలను సభలో చర్చకు పెట్టడానికి ప్రభుత్వం చొరవతీసుకొనగలదని శ్రీ సింగ్ వివరించినట్టు తెలుస్తున్నది.

(యు. ఎస్. ఐ.)

చైనాలో అంతర్యుద్ధ పరిస్థితి: పెకింగ్ అధికారుల ఒప్పుకోలు

పెక్కు ప్రాంతాలలో మావో అనుకూల, వ్యతిరేక వర్గాలమధ్య తీవ్ర సంఘర్షణలు

టోక్యో, మే 21: చైనాలోని పెక్కు ప్రాంతాలలో తీవ్ర పోరాటం కొనసాగుతున్నదనీ, దాదాపు అంతర్యుద్ధ పరిస్థితి నెలకొన్నదని పెకింగ్ అధికారులు అంగీకరించినట్లు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

పోరాటంలో వేలాది మంది పాల్గొంటున్నారని, వందలాది మంది మరణించడం కాని, గాయపడడం గాని జరుగుతున్నదని రెడ్‌గార్డులు అతికించిన పోస్టర్లు తెలుపుతున్నవి.

దక్షిణాదిని గల ఇషిన్ నగరంలో గత వారం రోజులుగా సాగుతున్న విప్లవ పోరాటంలో తమ శత్రువులు విషవాయువునుగాని, రసాయనిక పదార్థాలను కాని ఉపయోగిస్తున్నారని మావోవాదం వారు ఆరోపిస్తున్నట్టు చైనానుంచి జపాన్ పత్రికా విలేఖరులు పంపిన వార్తలు తెలుపుతున్నవి.

ఇషిన్ నగరంలో సంఘర్షణలలో గురువారంనాటికి 300 మంది మరణించారనీ 2 వేల మంది గాయపడ్డారని రెడ్‌గార్డ్ వార్తా పత్రిక అంచనా వేసింది. వారం రోజులపాటు తీవ్ర పోరాటం జరిగిన అనంతరం ఇషిన్‌లో ఒక భవనాన్ని, రహదారిని విప్లవకారులు స్వాధీనం చేసుకున్నారని, ఈ వార్తా పత్రిక తెలియజేసింది.

ఇది ఇలా వుండగా, సాయుధ సంఘర్షణ, విధ్వంసాల ఉత్పత్తి కొనసాగుతున్నట్టు మొట్టమొదటిసారిగా పెకింగ్ అధికారికంగా అంగీకరించింది.

చైనా ఉప ప్రధాని, భద్రతా వ్యవహారాల మంత్రి, పెకింగ్ విప్లవ సంఘం లక్ష్యక్షుడు అయిన జనరల్ సియు ఒక ప్రకటన చేస్తూ గత నెలలో పెకింగ్ ప్రాంతంలో ఉత్పత్తి ఏడు శాతం పడిపోయినట్టు వెల్లడించారని రెడ్‌గార్డ్ పత్రిక పేర్కొన్నది. ఏప్రిల్ 30 నుంచి 11 రోజులపాటు జరిగిన తీవ్ర సాయుధ సంఘర్షణలలో 133 మంది గాయపడ్డారని ప్రభుత్వానికి వార్తలు అందినట్టు గత శనివారం పెకింగ్ విప్లవ సంఘానికి ఆయన నివేదించిన ప్రకటనలో వివరించారు. ఈ పోరాటాలలో 63500 మందికి శిక్షణ కలదని కూడా ఆయన చెప్పారు. అన్ని సంఘర్షణలకు సంబంధించిన వార్తలు ఇంకా చేరవలసిన ఈ అంకెలు అసంపూర్ణమని కూడా ఆయన తెలిపారు. పెకింగ్ సమీపంలోని టింగ్‌షన్ పట్టణం కర్మాగార కార్మికులు రాజధానిలోని ప్రభుత్వ సచివాలయాన్ని సిలెటింగ్ చేయ దానికి పని మానివేశారని కూడా ఆయన వెల్లడించారు.

మంచూరియా రాష్ట్రమైన హెలంకియాంగ్ రాజధాని హార్బిన్‌కు సమీపంలోని దేశీనగరంలో గత ఆదివారం మావో విప్లవకారులు, వారి ప్రతికూలురు మధ్య తీవ్ర పోరాటం జరిగినట్టు కూడా పెకింగ్‌నుంచి వచ్చిన మరొక వార్త తెలుపుతున్నది. ఈ సంఘర్షణలలో 160 మందికి క్షోభం పుట్టినట్టు తెలియవచ్చింది. మావో వ్యతిరేక దళాలు, ఎర్రసైన్యం సభ్యులు లక్ష్యమంటే సమీపించినట్టు, తిరుగుబాటు స్వాధీనం చేసుకొని స్వాధీనం అదీంలో వున్నదని రెడ్‌గార్డ్ పత్రిక ద్వారా తెలియవచ్చింది. దాదాపు 60 వేలమంది మావో విప్లవ కారులు పాల్గొన్నట్టూ, ఆ సమయంలో మావోవ్యతిరేక దళాలు మావో విప్లవ కారులపై కాల్పులు జరిపారని, దాదాపు వెయ్యి మంది మరణించారని కూడా తెలియవచ్చింది.

విభేదాలు పరిష్కరించుకోవాలని హితవు

పెకింగ్, మే 20: చైనా సాయుధ దళం ప్రధాన కార్యాలయం నిన్న ఒక ప్రకటనలో విప్లవ కారులు తమ విభేదాలను పరిష్కరించుకోవాలని హితవు చెప్పింది.

సాంఘిక సంక్షేమశాఖలో భారీ యెత్తున పొదుపు

రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 20: మార్చి నెలలో రాష్ట్రప్రభుత్వం పొదుపుపై జారీ చేసిన ఉత్తర్వులతోబాటుగా, మరి కొంత పొదుపును అమలు పర్చవలసిందిగా రాష్ట్రప్రభుత్వం సమాజ సంక్షేమ శాఖను ఆదేశించిందని తెలుస్తున్నది.

సాంఘిక సంక్షేమశాఖ బడ్జెటులో నిబ్బంది ఖర్చు 62,600 రూపాయిలు, ప్రయాణపు భత్యం 30800 రూపాయిలు, చిల్లరఖర్చులు 36600 రూపాయిలు, వస్తువుల కొనుగోలు 2000రూపాయిలు, గ్రాంట్లు మంజూరు 43,57,700 రూపాయలకు పరిమితం చేయవలసిందిగా ప్రభుత్వం సంక్షేమశాఖ డైరెక్టరును కోరింది.

1967—68 సంవత్సరంలో ప్రణాళిక ఖర్చులో 75 శాతం మాత్రమే ఖర్చుచేయాలని గూడ ప్రభుత్వం ఆదేశించింది.

ఉపకార వేతనాలు గ్రాంట్లు, పోస్టళ్ళ నిర్వహణ, బాపుల త్రవ్వకం, వృద్ధాప్యపు పెన్షన్లు వంటి వాటిపై యీశాఖ విశేషంగా ధనఖర్చు చేస్తున్నదని తెలుస్తున్నది.

పొదుపు చర్యలలో భాగంగా యీశాఖ ఉపకార వేతనాలలో 12,23,300రూపాయలను, గ్రాంట్లలో 438200 రూపాయలను తగ్గించ వలసి వున్నది.

మచిలేశంలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్, మే 20—శ్రీకాకుళం జిల్లా మచిలేశం గ్రామంలో 15 వ తేదీ సంభవించిన అగ్ని ప్రమాదంలో లక్షన్నర రూపాయల ఆస్తి నష్టమైంది. మూడు వందల గుడిసెలు ఈ ప్రమాదంలో కాలిపోయినట్లు నే డిక్కడకు అందిన అధికార సమాచారం తెలియజేస్తోంది.

చేనేతకు ప్రత్యేకరకణ

తిరుపతి సభలో సూచనలు

తిరుపతి, మే 20: ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు సమావేశం ఈ నెల 14, 15 తేదీలలో ఇక్కడ జరిగింది. నూలు ధరలు విపరీతంగా పెరిగినందున బాధలు అనుభవిస్తున్న చేనేత వారి దుస్థితి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యానికి ఈ సభవారు తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు. చేనేతకు వినియోగించే నూలుమీద ఎక్సయిజు సుంకం, అమ్మకంపన్నుల్లేకుండా చేయాలని కోరారు.

చేనేతవారు కొనేనూలుకు దిగుమతి చేసే ప్రత్తిమీద భారత జవుళి మిల్లుల పెడరేషన్ పనూలు చేసే ప్రీమియం మేరకు సబ్సిడీ ఇవ్వాలికూడా ఈ సభవారు కోరారు.

గుంతకల్లు సహకార నూలుమిల్లు ఉపాధ్యక్షుడు శ్రీ చిట్టా పెదవెంకటస్వామి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

చేనేతకు ఇదివరకే రిజర్వు చేసిన రకాల వస్త్రాలను జవుళిమిల్లులు, పవర్ మగ్గాలు ఉత్పత్తి చేయకుండా నివారించడానికి పటిష్టమైన నియంత్రణాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, మిల్లులు, పవర్ మగ్గాలు ఉత్పత్తులమీద ఎక్సయిజు సుంకం, అమ్మకంపన్ను విధించి చేనేతకు రక్షణ కలిగించాలని సహకార రంగంలోను, తదితరంగాను పన్ను లేని పవర్ మగ్గాల విస్తరణతగదని, చేనేత వారిలో రాగల నిరుద్యోగాన్ని నివారించాలని కూడా ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరారు.

చేనేత రక్షణకుగాను, పవర్ మగ్గాలకు చేనేతకు ఇచ్చిన రక్షణ వసతులు ఇవ్వరాదని చేనేతకు ఉద్దేశించిన నిధులను పవర్ మగ్గాల ఏర్పాటుకు వినియోగించరాదని, మిల్లులకు బయటవున్న పవర్ మగ్గాలకు ఫ్యాక్టరీ చట్టాలు, ఎక్సయిజు సుంకాలు వర్తింప చేయాలని, చేనేతకు అన్నిరకాల నూలు సబ్సిడీకి ప్రాధాన్యత చట్టరీత్యా యివ్వాలని కూడా ఈ సభ వారు తీర్మానించారు.

రూపాయికి పది పైసలు రిబేట్‌ను ఇక ముందుకూడా కొనసాగించాలని సూచించారు. పండుగలకు జరిగే విక్రయాలమీద కూడా ప్రత్యేకమైన రిబేట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

చేనేత వారికి వేతనాలబోర్డును నియమించాలని, సహకార రంగానికి బయట వున్న చేనేత వారికి కనీస వేతనాల చట్టాన్ని వర్తింప చేయాలనికూడా కోరారు.

కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య (ఎం.ఎల్.ఎ) లభించిన నివేదికలతో సమావేశం ముగిసింది.

—:o:—

నైబ్రుతి ఆఫ్రికా పరిపాలనా బాధ్యత

సమితి స్వీకరించే తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, మే 21: నైబ్రుతి ఆఫ్రికా పరిపాలనను స్వీకరించి, దానికి స్వాతంత్ర్యం మంజూరుకు సన్నాహాలు చేసేందుకు 11మంది సభ్యులతో సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ నిన్న ఆమోదించింది. 122 మంది సభ్యులుకల ఈ సంస్థలో ఈ తీర్మానంపై వోటింగ్‌పెట్టగా, అనుకూలంగా 85 వోట్లు, వ్యతిరేకంగా రెండు వోట్లు (పోర్చుగల్, దక్షిణాఫ్రికా) వచ్చాయి. 30 మంది వోటింగ్‌లో పాల్గొనలేదు. ఈ తీర్మానాన్ని ఆఫ్రికా — ఆసియన్, లాటిన్ అమెరికా దేశాలు ప్రతిపాదించినది.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాదేశాలు తీర్మానంపై వోటుచేయగా, యూరోపియన్ దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

నిన్నటివరకు ఒత్తిడిని ఎదుర్కొన్న దక్షిణ నాయకులు నిన్న దేశ వ్యాపితంగా ఒక విజ్ఞప్తి జారీ చేస్తూ, సహకారసంఘం అనుకూలురు, శత్రువుల మధ్య వివాదాల పరిష్కారంలో సౌహార్దత్వ చర్యలకు ప్రోత్సహించవలసిందిగా కోరారు.

పార్టీ సిద్ధాంత పత్రిక "రెడ్ ఫ్లాగ్"లో ప్రచురించిన సంపాదకీయంలో పై విజ్ఞప్తి చేయబడింది. ఆయన రాసిన వ్యాసంలో ఇప్పటికీ కొన్ని విప్లవాల లోపాన్ని చేశారు. సంప్రతింపుల ద్వారా పరిష్కారాలకు కొనసాగుతున్నదని పేర్కొన్నది. సాంస్కృతిక విప్లవ సంస్థల మధ్య కొద్ది నాళాలుగా సాగుతున్న పోరాటం, ఇటీవల ప్రజ్వరిల్లిన కారణాల దృష్ట్యా పై విజ్ఞప్తిని చేశారు.



విల్లర్స్
Villiers
మార్కు 12, 1. 90 హెచ్. పి. 3400 ఆర్. పి. ఎమ్.
మార్కు 25, 3. 4 హెచ్. పి. 3000 ఆర్. పి. ఎమ్.
లైట్ వెయిట్ & హెవీ డ్యూటీ. పెట్రోల్/కిరోసిన్ అండ్ పెట్రోల్, ఎయిర్ కూల్డ్ ఎంజిన్స్.
భారత దేశంలో నిర్మించువారు:
ది ఎన్‌ఫీల్డ్ ఇండియా లిమిటెడ్, మద్రాస్.
వ్యవసాయం మరియు పరిశ్రమలకు
నీటికి అనుకూలం!
పంపింగ్ సెట్లు
పవర్ టిల్లర్స్
పవర్ స్ప్రేయర్స్
లైట్ వెయిట్
జెనరేటింగ్ సెట్లు
మరియు ఇతర ప్రయోగములకు
అమ్మకపుదారులు, సర్వీసు చేయువారు
GREAVES
గ్రీవ్స్ కాటన్ అండ్ కం, లి.,
19, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1
78/1, జయవామరాజేంద్ర రోడ్, బెంగుళూరు-2
ట్రిచి రోడ్, కోయంబత్తూర్-18
ఫతేమైదాన్, హైదరాబాద్-4.

డన్‌లప్ హైవే టైరు
టక్కు డన్‌లప్ హైవే టైరుకే డబుల్-డెప్త్ ట్రెడ్‌వుంది— అంత సులభంగా అరగని ప్రత్యేక పైభాగంవల్ల హెచ్చు మైలేజీ నిస్తుంది. లోపలి ట్రెడ్ ప్రత్యేక వేడి నిరోధక శక్తివల్ల కేసింగు వేడెక్కకుండా కాపాడును. ఈ ట్రెడ్ మీకు హెచ్చు మైలేజీ నిచ్చి కేసింగ్ చాలాకాలం మన్నేలా చేస్తుంది. చాలాసార్లు రీట్రెడ్లు చేయించుకోవచ్చును. డన్‌లప్ హైవేను నేడే వాడండి!
డన్‌లప్ మీకు మార్గదర్శి!
1. ఇలా చూడండి: ప్రత్యేక వేడి నిరోధక శక్తిగల లోపలి ట్రెడ్‌వల్ల దూర ప్రయాణానికి వేడెక్కదు.
2. ఇలా చూడండి: అంత సులభంగా అరగని ప్రత్యేకమైన ట్రెడ్ పై భాగం. మామూలు కంటే హెచ్చు మైలేజీ నిస్తుంది.
ఓ ప్రత్యేకతవున్న కొత్తరకం డబుల్-డెప్త్ ట్రెడ్